జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | బుధవారం 15 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 285 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: ఆషాఢ స్నానారంభం, వారాహి నవరాత్రారంభం సూర్యోదయం: 5:34 । సూర్యాస్తమయం: 6:32 , చంద్రోదయం: 6:13 । చంద్రాస్తమయం: 7:35 తిథి: శుద్ధ పాడ్యమి మ. 1:48 వరకు, తదుపరి విదియ నక్షత్రం: పుష్యమి రా. 12:50 వరకు, తదుపరి ఆశ్లేష, యోగం: వజ్రం ఉ. 11:07 వరకు, తదుపరి సిద్ధి కరణం: బవ మ. 1:48 వరకు, తదుపరి బాలువ రా. 12:46 వరకు, తదుపరి కౌలవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





# నలుగుతున్న ల్యాండ్రోమార్ట్

- రెండు జిల్లాల మధ్య చిక్కుముడిగా మోడ్రన్ దోబీఘాట్
- నిర్వహణపై చేతులెత్తేసిన బీసీ సంక్షేమ శాఖ అధికారులు
- రూ. 2 కోట్లతో నిర్మించినా మూడేళ్లుగా నిరుపయోగమే..
- పనిచేయని స్థితికి చేరుకుంటున్న వాషింగ్ మిషన్లు

**వరంగల్, జూలై 14 :** కుల వృత్తులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 2 కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో ఆధునిక వసతులతో ఏర్పాటు చేసిన ల్యాండ్రో మార్ట్ (మోడ్రన్ దోబీ ఘాట్) విప్పలేని చిక్కుముడిగా మారింది. దీని నిర్మాణం వరంగల్ జిల్లాలోని పోతననగర్‌లో జరిగినా.. హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఇది ఉండడంతో నిర్వహణ బాధ్యతలు ఎవరు నిర్వర్తించాలన్నది తేలక నలిగిపోతున్నది. రూ. 2 కోట్ల నిధులతో నిర్మాణం పూర్తి చేసినా మూడేళ్లుగా నిరుపయోగంగానే ఉంటున్నది. 2023 అక్టోబర్‌లో అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ల్యాం డ్రో మార్ట్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ల్యాండ్రోమార్ట్‌ను వినియోగంలోకి తీసుకురావాలన్న ఆలోచన చేయలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం పూర్తిగా విఫలమయ్యారు. దీని నిర్వహణ కోసం బల్దియా అధికారు లు అదే ఏడాది డిసెంబర్‌లో హనుమకొండ జిల్లా బీసీ కార్పొరేషన్‌కు లేఖ రాయగా, రెండు జిల్లాల స మస్యతో అధికారులు చేతులెత్తేశారు. ఆ తర్వాత మె ప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు అప్పగించేందుకు ప్రయత్నించగా వారు కూడా ముందుకు రాకపోవడంతో లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన అత్యాధునిక వాషింగ్ మిషన్లు, దయ్యర్లు, ఇతర యంత్రాలు తుప్పు పట్టి పనిచేయని స్థితికి చేరుకుంటున్నాయి. ప్రతి వానకాలంలో వరదలు నగరాన్ని ముంచెత్తుతుండడంతో ల్యాండ్రోమార్ట్ కూడా మునిగి తేలుతున్నది. గత ఏడాది వచ్చిన వరదల్లో సగానికి పైగా ల్యాండ్రోమార్ట్ మునిగిపోయింది.

# బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి.. కాంగ్రెస్ జెండా మోస్తూ నేటికి రెండేళ్లు



- శేరిలింగంపల్లి ప్రజా తీర్పును కాంగ్రెస్ కు తాకట్టు పెట్టిన ఎమ్మెల్యే గాంధీ
- శేరిలింగంపల్లి లో ప్లకార్డులతో బీఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన
- ప్రజా తీర్పును తాకట్టు పెట్టిన గాంధీ?.. దమ్ముంటే రాజీనామా చెయ్!
- పార్టీలు మారాడు.. కానీ శేరిలింగంపల్లి రాత మారలేదన్న బీఆర్ఎస్ శ్రేణులు
- ప్రజల అభివృద్ధి వద్దు.. పీఏసీ పదవే ముద్దు




# కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు సిగ్గుపడుతున్నా..!

- కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి హెచ్చరిక
- పనికిమాలిన అధికారులను సలహాదారులుగా పెట్టుకున్నావ్
- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి మా నెత్తిన చెత్త పోస్తున్నావ్
- ఎమ్మెల్యే శంకరన్నను గెలిపిస్తేనే నువ్వు సీఎం సీట్లో కూర్చున్నావ్
- పుండు ఒక దగ్గర ఉంటే మందు మరో దగ్గర వేయం
- కొడితే దెబ్బ సరిగ్గా కొట్టాలి చస్తే సరిగ్గా చావాలి
- ఏసీ రూముల్లో కూర్చుని నీకు చిత్తశుద్ధి ఉంటే జీవో రద్దుచేయ్
- ఫ్యూచర్ సిటీ పక్కన 20 వేల ఎకరాల అటవీ భూమిలో డంపింగ్ యార్డ్ పెట్టుకో
- షాద్ నగర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డికి సొంత పార్టీలోనే ఎదురుదెబ్బ
- షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కొంప ముంచనున్న సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్

# ఆదిత్య డిగ్రీ కాలేజీ ఏర్పాటుని వ్యతిరేకిస్తూ నిరసన

- రెసిడెన్షియల్ ఏరియాలో కాలేజీ ఏర్పాటు
- ఎలాంటి పర్మిషన్లు లేకుండానే యదేశ్ఛగా క్లాసుల నిర్వహణ
- నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు, కాలనీ వాసులు



# బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి.. కాంగ్రెస్ జెండా మోస్తూ నేటికి రెండేళ్లు

**శేరిలింగంపల్లి ప్రజా తీర్పును కాంగ్రెస్ కు తాకట్టు పెట్టిన ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి లో ప్లకార్డులతో బీఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన**

**ప్రజా తీర్పును తాకట్టు పెట్టిన గాంధీ?..**

**దమ్ముంటే రాజీనామా చెయ్!**

**పార్టీలు మారాడు.. కానీ శేరిలింగంపల్లి రాత మారలేదన్న బీఆర్ఎస్ శ్రేణులు**

**ప్రజల అభివృద్ధి వద్దు.. పీఏసీ పదవే ముద్దు**





**శేరిలింగంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ప్రజల తీర్పును తాకట్టుపెట్టి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరిన రెండేళ్ల రాజకీయ ద్రోహాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కాయి. సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బి.ఆర్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రోడ్లపైకి వచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ భారీ నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బీ-ఫామ్‌తో గెలిచి.. కాంగ్రెస్ జెండా మోస్తూ నేటికి రెండేళ్లు అని రాసి ఉన్న పలు ప్లకార్డులను ప్రదర్శిస్తూ, ఎమ్మెల్యే గాంధీ తీరును తీవ్ర స్థాయిలో ఎండగట్టారు.

ప్రజల ఓటు కారుకు.. అధికారం కాంగ్రెస్‌కా?

ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఎమ్మెల్యే గాంధీపై ఘాటు విమర్శలు చేశారు. బీఆర్ఎస్ ఓట్లతో గెలిచి కాంగ్రెస్ గూటికి చేరిన ఆయనొక వలస రాజకీయ పక్షి అని మండిపడ్డారు. ఓటు టీఆర్ఎస్ (బీఆర్ఎస్)కు వేస్తే.. అధికారం కాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ బీ-ఫామ్‌తో ఎన్నికల్లో గెలిచి సిగ్గులేకుండా కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకున్న రాజకీయ ద్రోహి అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. శేరిలింగంపల్లి ప్రజా తీర్పును తాకట్టు పెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరి నేటికి సరిగ్గా రెండేళ్లు పూర్తయ్యిందని, ఈ రెండేళ్ల రాజకీయ ద్రోహానికి శేరిలింగంపల్లి ప్రజలు కచ్చితంగా లెక్కలు అడుగుతున్నారని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల అభివృద్ధి వద్దు పీఏసీ పదవే ఆయనకు ముద్దు.. ఎమ్మెల్యే గాంధీకి ప్రజల అభివృద్ధి ఏమాత్రం పట్టదని, కేవలం తన వ్యాపారాల అభివృద్ధి మాత్రమే ఆయనకు ముద్దని బి ఆర్ ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు ఆయనకు వద్దు.. పీఏసీ పదవే ఆయనకు ముద్దు అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆయన పార్టీలు మారాడు కానీ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏళ్ల తరబడి ఉన్న ప్రజా సమస్యలు మాత్రం ఏమాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసాన్ని అమ్ముకున్న ఇలాంటి స్వార్థ రాజకీయ నాయకుడికి ప్రజాక్షేత్రంలో కఠినమైన శిక్ష తప్పదన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు ఈ ద్రోహాన్ని ఎప్పటికీ మర్చిపోరని, పదవి కోసం పార్టీ మారిన వారికి రాబోయే రోజుల్లో ప్రజల తీర్పే అసలైన సమాధానం చెబుతుందని హెచ్చరించారు. వ్యాపారాల అభివృద్ధే పరమావధి.. సమస్యలు గాలికి!

శేరిలింగంపల్లి లాంటి ఆసియాలోనే అతిపెద్ద ఐటీ కారిడార్‌లో ప్రజా సమస్యలు పరిష్కరించడం గాలికి వదిలేసి, కేవలం తన వ్యక్తిగత వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకునేందుకే అధికార పార్టీకి అమ్ముడుపోయారని బి ఆర్ ఎస్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ప్రజల అభివృద్ధి వద్దు.. తన కో.కంపెనీల వ్యాపారాల అభివృద్ధే ఆయనకు ముద్దు.ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలు, కంపుకొడుతున్న డ్రైనేజీలు,వర్షం వస్తే చెరువులను తలపించే రోడ్లు ఆయనకు పట్టవు. పార్టీలు మారాడు కానీ.. శేరిలింగంపల్లి ప్రజల తలరాతను మాత్రం మార్చలేకపోయాడు.దళారులకు, పైరవీకారులకే ఆయన పెద్దపీట వేస్తున్నారు అని మండిపడ్డారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితులకు సన్నద్ధంగా ఉండాలి

**తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు ప్రతిస్పందన, అత్యవసర ఌ పౌర రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్**

**పాఠశాలలలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన**



**శేరిలింగంపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి):** పాఠశాలలలో అత్యవసర పరిస్థితులకు సన్నద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు ప్రతిస్పందన, అత్యవసర ఌ పౌర రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ తెలిపారు. విద్యార్థుల భద్రత, విపత్తు సన్నద్ధత లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు ప్రతిస్పందన, అత్యవసర ఌ పౌర రక్షణ శాఖ, 'బేసిక్ ఎలిమెంట్స్' కలిసి నగరంలోని రవీంద్ర భారతిలో పాఠశాల యాజమాన్యాల కోసం ఏర్పాటు చేసిన అగ్నిమాపక భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఆ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక భద్రత అనేది కేవలం ఒక చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాదని, అది మనందరి ఉమ్మడి బాధ్యతని తెలిపారు. ప్రతి విద్యా సంస్థ అత్యవసర పరిస్థితులను నివారించడానికి, ప్రమాదం సంభవిస్తే సమర్థవంతంగా స్పందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. అవగాహన, సన్నద్ధత, క్రమం తప్పకుండా నిర్వహించే భద్రతా తనిఖీలు ఎన్నో ప్రాణాలను కాపాడతాయన్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈ నవీన్ నికోలస్ మాట్లాడుతూ.. ప్రతి బిడ్డకూ సురక్షితమైన, రక్షణతో కూడిన వాతావరణంలో చదువుకునే హక్కు ఉందన్నారు. పాఠశాల యాజమాన్యాలు నిబంధనలు అమలు చేయాలన్నారు. క్రమం తప్పకుండా తనిఖీలు చేయడం, సిబ్బందికి, విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా అగ్నిమాపక భద్రతను క్యాంపస్ పరిపాలనలో ఒక భాగంగా మార్చాలన్నారు.ఈ సందర్భంగా బేసిక్ ఎలిమెంట్స్ వ్యవస్థాపక డైరెక్టర్ ఌ సీఈఓ ప్రసాద్ నిష్టల మాట్లాడుతూ ప్రమాదాలు జరగక ముందే నివారించడంలో సాంకేతికత అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. స్మార్ట్ మానిటరింగ్,ముందస్తు భద్రతా పరిష్కారాల ద్వారా, పాఠశాలలు తమ సన్నద్ధతను బలోపేతం చేసుకోవచ్చన్నారు. తద్వారా విద్యార్థులకు, సిబ్బందికి,పాఠశాల మౌలిక వసతులకు రక్షణ కల్పించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాల ముప్పును అంచనా వేయడం, ప్రమాదాల నివారణ చర్యలు,అత్యవసర ప్రతిస్పందన ప్రోటోకాల్స్, ఖాళీ చేయించే ప్రణాళికలు, అగ్నిమాపక రక్షణ వ్యవస్థలు, చట్టబద్ధమైన నిబంధనల అమలు,సురక్షితమైన విద్యా ప్రాంగణాలను నిర్వహించడంలో పాఠశాల యాజమాన్యాల బాధ్యతలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బేసిక్ ఎలిమెంట్స్ పాఠశాలల కోసం రూపొందించిన తమ స్మార్ట్ ఐఓటీ మానిటరింగ్ సొల్యూషన్స్' ప్రత్యక్ష ప్రదర్శన (లైవ్ డెమో) నిర్వహించింది. సాంకేతికత ద్వారా కీలకమైన అగ్నిమాపక భద్రతా వ్యవస్థలను రియల్ టైమ్లో ఎలా పర్యవేక్షించవచ్చో, ప్రమాద సమయాల్లో తక్షణ హెచ్చరికలను ఎలా పొందవచ్చో, నిబంధనల అమలును ఎలా మెరుగుపరచవచ్చో, అత్యవసర సన్నద్ధతను ఏ విధంగా పెంపొందించుకోవచ్చో ఇందులో ప్రాక్టికల్‌గా చూపించారు. తెలంగాణాలో ఉన్న విద్యా సంస్థలు అగ్నిమాపక భద్రత, విపత్తు సన్నద్ధత పట్ల ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించేలా ప్రోత్సహిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. తెలంగాణాలో ఉన్న విద్యా సంస్థల నుంచి 500 మందికి పైగా పాఠశాల యజమానులు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ సీనియర్ అడ్మినిస్ట్రేటర్లు హాజరయ్యారు.

# వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ఏబీవీపీ రాష్ట్ర పిలుపు మేరకు జేఎన్‌టీయూహెచ్‌లో క్లాసుల బహిష్కరణ.. విద్యార్థుల ఆందోళన**



**కూకట్ పల్లి, జూలై 14 (ప్రజా జ్యోతి) :**రాష్ట్రంలో విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు రూ.11 వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర పిలుపు మేరకు జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) శాఖ ఆధ్వర్యంలో మంగళవారం క్లాసులను బహిష్కరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఆందోళనలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ ఏబీవీపీ అధ్యక్షురాలు దీపిక మాట్లాడుతూ, రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యపై ఈ బకాయిల ప్రభావం తీవ్రంగా పడుతోందని, అనేక మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువులు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, పెండింగ్‌లో ఉన్న రూ.11 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేసి కళాశాలలకు చెల్లింపులు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ ఏబీవీపీ కార్యదర్శి ప్రణయ్, ఉపాధ్యక్షుడు నవదీప్, జస్వంత్, అరవింద్, సంయుక్త కార్యదర్శి రాజేష్, రాష్ట్ర విశ్వవిద్యాలయాల సహ కన్వీనర్ దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రిషి, ఉదయ్, మహేష్, శ్రీనుతో పాటు పలువురు విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని నిరసనకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ ఎలక్ట్రానిక్) ఆధ్వర్యంలో ఘనంగా బోడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు




**ఉప్పల్, జూలై 14,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా) ఆధ్వర్యంలో క్లబ్ ఉపాధ్యక్షుడు బోడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బోడ ప్రవీణ్‌ను పూల గుచ్ఛం, శాలువా, జ్ఞాపికతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం బోడ ప్రవీణ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందంగా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ ఎలక్ట్రానిక్) సభ్యులు ఇడపాక సురేష్, కశీదుకూరి ప్రశాంత్, బి వి రాజ్, షేక్ పాషా,నెమ్మది వెంకన్న, పలువురు జర్నలిస్టులు పాల్గొని బోడ ప్రవీణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో సచిన్‌తో స్పిన్నీ 'గాడ్ ప్రామిస్' ప్రచారం



**హైదరాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి) :** స్పిన్నీ తన 'గాడ్ ప్రామిస్' ప్రచారాన్ని దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తో కలిసి తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ప్రారంభించినట్లు స్పిన్నీ వ్యవస్థాపకుడు, సీఈఓ నీరజ్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 'సెల్‌రైట్ బై స్పిన్నీ' ద్వారా వాడిన కార్ల విక్రయ ప్రక్రియను సులభతరం, పారదర్శకంగా, న్యాయబద్ధంగా మార్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నాలుగు స్పిన్నీ కార్ హబ్‌లు, విశాఖపట్నంలో ఒక స్పిన్నీ పార్క్ ద్వారా సేవలందిస్తున్న స్పిన్నీ, విజయవాడ, గుంటూరు, వరంగల్ వరకు కార్యకలాపాలను విస్తరించినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా నెలకు 10 వేలకుపైగా కార్ల విక్రయాలు, 57కు పైగా కార్ హబ్‌లు, 76 నగరాల్లో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.

# కొత్తూరు భువన్ ట్యాక్స్ లో పెరిగిన ఆస్తి పన్ను తగ్గించాలి

**మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డికి వినతి పత్రం అందజేసిన కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**



**కొత్తూర్ జులై 14 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలో భువన్ ట్యాక్స్ ఆధారంగా విధించిన ఆస్తి పన్నును పునఃపరిశీలించి సవరించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డికి వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భువన్ ట్యాక్స్ అమలు తర్వాత గతంలో సుమారు రూ.10 వేలుగా ఉన్న ఆస్తి పన్ను రూ.20 వేలకు పెరిగిందని, ప్రస్తుతం కొన్ని ఆస్తులకు అది రూ.30 వేల వరకు చేరడంతో మధ్యతరగతి, సామాన్య కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. దీంతో పలువురు పన్ను చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.శంషాబాద్, షాద్‌నగర్ తదితర మున్సిపాలిటీలలో అమలులో ఉన్న ప్రజలకు అనుకూలమైన విధానాన్ని కొత్తూరు మున్సిపాలిటీలో కూడా అమలు చేయాలని,భువన్ ట్యాక్స్ ఆధారంగా నిర్ణయించిన ఆస్తి పన్నును సమగ్రంగా పునఃసమీక్షించి న్యాయమైన స్థాయికి తగ్గించాలని కమిషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్,మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మొర జనార్దన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరిగూడెంలో అంగన్వాడి స్కూల్ కు టేబుల్ బహూకరించిన

**మాజీ వార్డ్ సభ్యుడు కుమ్మరి వెంకటేష్**



**కొత్తూర్ జులై 14 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడలో అంగన్వాడి స్కూల్ కు మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి వెంకటేష్ సొంత ఖర్చులతో టేబుల్ ను అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ జయమ్మ మాట్లాడుతూ.. అడిగిన వెంటనే కాదనకుండా ఇప్పించిన మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యుడు పీర్లగూడెం శ్రీశైలం గౌడ్, నాయకులు కే అంజనేయులు, నందు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# వన్ వార్డ్ ఎవ్రీ డే మాదాపూర్ వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్

**ఎమ్మెల్యే గాంధీ సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ఐపిఎల**



**శేరిలింగంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్,ఎమ్మెల్యే,జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, సంబంధిత విభాగాల అధికారులతో కలిసి కూకట్‌పల్లి జోన్, మాదాపూర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్ వార్డును సందర్శించి పౌర సమస్యలను సమీక్షించారు.సిలికాన్ వ్యాలీ పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు, స్థానిక ప్రజలతో కమిషనర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ప్రస్తావించిన పౌర సదుపాయాలు, మౌలిక వసతులకు సంబంధించిన వివిధ అంశాలను సమీక్షించారు.బోర్‌వెల్ మరమ్మతులు, యూజీడీ నెట్‌వర్క్ అప్‌గ్రేడేషన్, నీటి సరఫరా,తక్కువ నీటి ఒత్తిడి, ట్యాంకర్ సేవలకు సంబంధించిన సమస్యలు, రహదారి మరమ్మతులు,అభివృద్ధి పనుల కారణంగా ఏర్పడిన వ్యర్థాలు, శిథిలాల తొలగింపు,ఆక్రమణల తొలగింపు,అక్రమ పార్కింగ్‌పై చర్యలు, ఓపెన్ జిమ్‌లు,చిన్నారుల ఆట పరికరాల ఏర్పాటు మరియు పార్కుల అభివృద్ధికి సంబంధించిన అంశాలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ట్రాఫిక్ సమస్యలు, పార్కుల పరిసరాల్లో పెట్రోలింగ్ పెంపు, చెట్ల కొమ్మల కత్తిరింపు వల్ల ఏర్పడే గ్రీన్ వేస్ట్‌ను సకాలంలో తొలగించడం, సీఎన్ తండా శ్మశానవాటిక సమస్యలు, చెత్త వేయడం మరియు వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించని వారిపై చర్యలు,హాస్టళ్లలో నీటి వినియోగం మరియు వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై కూడా చర్చించారు.
ప్రజలు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి, ప్రాధాన్యత కలిగిన అంశాలపై చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. అవసరమైన అంశాల్లో సంబంధిత శాఖలు, విభాగాలతో సమన్వయం చేసుకుని సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమం ద్వారా వార్డు స్థాయిలోని పౌర సమస్యలను క్షేత్రస్థాయిలో నేరుగా తెలుసుకోవడం, ప్రజలతో సంబంధాలను బలోపేతం చేయడం స్థానిక ప్రాధాన్యతలపై దృష్టి సారించి చర్యలు చేపట్టడం సాధ్యమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

# సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్

**ఫతేనగర్ డివిజన్‌లో విస్తృత పర్యటన.. ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా దరఖాస్తు సమర్పించాలని సూచన**

**కూకట్ పల్లి, జూలై 14 (ప్రజా జ్యోతి)** :భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -- ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి జోన్ జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, ఐఏఎస్ మంగళవారం ఫతేనగర్ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సమక్షంలో నిర్వహించిన ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ నేతాజీ కాలనీ, పైప్‌లైన్ రోడ్, సర్దార్ పటేల్ నగర్ ప్రాంతాలను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న ఓటరు నమోదు, వివరాల సవరణ, ఫారాల స్వీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలు, అధికారులు చేపడుతున్న చర్యలపై వివరాలు తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు సమీపిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఆలస్యం చేయకుండా తమ ఎస్ఐఆర్ దరఖాస్తులను పూర్తి చేసి వెంటనే సమర్పించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు లేని వారు కూడా అవసరమైన ఆధార పత్రాలను జతచేసి దరఖాస్తు చేసుకుంటే ఓటు హక్కు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ఓటరు జాబితాలో ఇప్పటికే పేరు ఉన్న వారు తమ వ్యక్తిగత వివరాలను మరోసారి పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే వాటిని సవరించుకునేలా సంబంధిత ఫారాలను సమర్పించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) సమన్వయంతో పనిచేసి ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా జోనల్ కమిషనర్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులతో (బీఎల్ఏలు) సమావేశమై ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు, ఎదురవుతున్న సమస్యలు, ప్రజల స్పందన తదితర అంశాలపై



చర్చించారు. ప్రతి అర్హ ఓటరికి సమాచారం చేరేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్‌కు చెందిన స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, ఎన్నికల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి మాటలు**

**బిఆర్ఎస్ నేతల ఆగ్రహం..**

**నందిగాం జులై 14 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులు, రైతులను ఉద్దేశించి హింసను, ఆత్మహత్యలను ప్రేరేపించేలా మాట్లాడినందుకు గాను సీఎంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ శ్రేణులు నందిగామ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈనెల 11న హైదరాబాదులోనీ మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన అధికారిక మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. సీఎం వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థులు,రైతులను ఉద్దేశించి హింసను ప్రేరేపించేలా ఉన్నాయన్నారు.ఆత్మహత్యలకు ఉసిగొల్పేలా అత్యంత వివాదాస్పద,ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గాను భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 2023 కింద సీఎంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వారు తెలిపారు.రాష్ట్రంలో రాబోయే సూపర్ ఎల్ నినో కరవు పరిస్థితులపై ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేస్తోందని ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు సీఎం బహిరంగంగా సమాధానం ఇస్తూ..ఈ కరవు సమస్య తీరాలంటే ప్రతిపక్ష నాయకులు కే చంద్రశేఖర్ రావు,తన్నీరు హరీష్ రావు, కేసీఆర్ కుటుంబ సభ్యులు, రైతుల రక్తాన్ని తెలంగాణ పొలాల్లో చిందించడానికి కూడా నేను సిద్ధమే’అని వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు.ప్రతిపక్ష నాయకులు తమ ఒంటికి బండరాయి కట్టుకుని కాళేశ్వరం ప్రాజెక్టులో దూకి చావాలి.అప్పుడే తెలంగాణకు వీరి నుండి శాశ్వతంగా విముక్తి లభిస్తుంది అని ప్రత్యక్షంగా, బహిరంగంగా మాట్లాడడం హింసను ప్రేరేపించడమే’ నని వారు తెలిపారు.ఫిర్యాదు చేసిన



వారిలో సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ మామిళ్ల విట్టల్,సర్పంచ్ జట్ట కుమార్,మాజీ సర్పంచులు గోవింద్ అశోక్,బండి రాజు, మాజీ ఎంపీటీసీ కట్న శ్రీశైలం, నాయకులు మాజీ కోఆప్షన్ నెంబర్ బేగ్,రంగాపూర్ ఆంజనేయులు,సాయి యాదవ్,మురళి,పరశురాం నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అల్కాసింగ్ గుర్జార్

**ఉప్పల్,జులై14,(ప్రజాజ్యోతి):** రామంతాపూర్‌లోని నెహ్రూ నగర్ కమ్యూనిటీ హాల్‌లో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న “సర్ “(స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ప్రజానాయకుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్ వి ఎస్ సి ఎస్ ప్రభాకర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జిగా ఉన్న పోలింగ్ కేంద్రాలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యురాలు డాక్టర్ అల్కా సింగ్ గుర్జార్ స్వయంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న సర్ ప్రక్రియ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం, బీఎల్ఏ-2ల పనితీరు క్షేత్రస్థాయిలో చేపడుతున్న ఏర్పాట్లపై ఆమె సమీక్ష నిర్వహించి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, జిల్లా నాయకులు,డివిజన్ నాయకులు,పలు మోర్చా నాయకులు, మహిళా నాయకురాలు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు..!

**చలో సెక్రటేరియట్‌కు ముందే ఎస్ఎఫ్ఐ నేతల అరెస్టు**

**విద్యార్థి ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ**

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**



**చేవెళ్ల జూలై 14(ప్రజా జ్యోతి):** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడంపై ఆ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచివేయాలన్న ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించవని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు.తనను తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వ నిర్బంధ రాజకీయాలకు నిదర్శనమని అరుణ్ కుమార్ విమర్శించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న శాంతియుత ఉద్యమాలను అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో అడ్డుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రజా స్వామ్య హక్కులను కాలరాస్తూ విద్యార్థి నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలను వీడి విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని, ఎలాంటి బెదిరింపులు, అరెస్టులకు భయపడబోమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పీడీఎస్‌ఈయూ డివిజన్ నాయకులు జైపాల్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి మణి గౌడ్, మండల కార్యదర్శి మాల చందుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జాన్సన్ గ్రామర్ స్కూల్ ముందు ముంపు సమస్యను పరిష్కరించండి.



**ఉప్పల్,జూలై 14,(ప్రజాజ్యోతి)** హెచ్‌ఎంటి నగర్ డివిజన్ జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద నెలకొన్న ముంపు సమస్య కు కారణం శాంతి గార్డెన్స్ వెనకాల ఉన్న ఓపెన్ నాలా పూర్తిగా పూడిక ఏర్పడడంతో వర్షపు నీళ్ళు నాలాగుండా వెళ్లకుండా జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద నిలిచి ఉంటున్నాయి. కావున తక్షణమే ఈ ఓపెన్ నాలా మీద ఉన్న స్లాబ్ తొలగించి పూడిక తీసి అనంతరం ఫ్రీ కాస్ట్ స్లాబ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జోనల్ కమిషనర్ కు సూచించారు,ఇందుకోసం 35 లక్షల రూపాయలు ప్రతిపాదన లు పంపడం జరిగిందని తక్షణమే నిధులు మంజూరు చేయించాలని జోనల్ కమిషనర్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**ప్రమాదకరంగా డ్రైవింగ్ చేసినవారి ఫోటో లేదా వీడియో తీసి 8712663570కు పంపండి**

**బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు**




**బాలానగర్, జూలై 14 (ప్రజా జ్యోతి)** :బాలానగర్ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇతర వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలిగించే వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు కోరారు. నిబంధనలు అతిక్రమించే వాహనదారుల ఫొటోలు లేదా వీడియోలను 8712663570 నంబర్‌కు పంపించి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిగ్నల్స్ ఉల్లంఘించడం, రాంగ్ రూట్ దారిలో వాహనం నడపడం, ప్రమాదకరంగా డ్రైవింగ్ చేయడం, రోడ్డుపై ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలు నడపడం వంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రమాదాలను తగ్గించి, సురక్షితమైన రవాణా వ్యవస్థను నెలకొల్పడం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను గౌరవించి, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రోడ్డు భద్రతకు తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## సర్ సర్వే పై ఎదురవుతున్న సమస్యలు, సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**జోనల్ కమిషనర్ రాధిక గుప్తతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,జులై14,(ప్రజా జ్యోతి)** ఉప్పల్ నియోజకవర్గంలో జరుగుతున్న సర్ సర్వే పురోగతి, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, సర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా పారదర్శకంగా నిర్వహించే అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషనర్ రాధిక గుప్త తో జోనల్ కార్యాలయంలో సమావేశమై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సర్వే ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబానికి సర్వే పూర్తయ్యేలా సమన్వయం తో పనిచేయాలని, సిబ్బంది క్షేత్రస్థాయిలో మరింత చురుకు గా వ్యవహరించాలని కోరారు. జోనల్ కమిషనర్ రాధిక గుప్త ఐఏఎస్ సర్వే పురోగతిపై ఎమ్మెల్యేకు వివరాలు తెలియజేస్తూ,

# హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఐపీఎస్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై14,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం దృష్ట్యా చెరువుల అభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కమిషనర్ రంగనాథ్ ఐపీస్ కు వినతిపత్రం సమర్పించారు.నియోజకవర్గ పరిధిలోని నాచారం పటేల్‌కుంట చెరువు రామంతాపూర్ చిన్న చెరువులో విస్తృతంగా పెరిగిన గుర్రపు డెక్క (జల కలుపు మొక్కలు) కారణంగా దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలనుఎదుర్కొంటున్నారు అని పేర్కొన్నారు. వెంటనే చెరువులను శు భ్రపరిచి గుర్రపు డెక్కను తొలగించాలని కోరారు. అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గం లోని అన్ని చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, చెరువుల సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ స్టేజ్‌లను ఏర్పాటు చేయాలని, తద్వారా స్థానిక ప్రజలు, వృద్ధులు ఆరోగ్యకరమైన వాతావరణంలో నడకకు అవకాశం కల్పించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుంటుందని వివరించారు. ప్రజలకు మేలు చేకూరే ఈ అభివృద్ధి పనులపై తక్షణ చర్యలు తీసుకుని సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైడ్రా కమిషనర్‌ను కోరారు.

# బకాయిల కోసం ఏబీవీపీ బంద్..!

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి
ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్
ఏబీవీపీ నాయకుల అరెస్టు





**చేవెళ్ల జూలై 14(ప్రజా జ్యోతి):** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ తెలంగాణ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు చేవెళ్ల మండలంలోని కళాశాలలు బంద్ విజయవంతమయ్యాయి. బంద్ నేపథ్యంలో పలుచోట్ల కళాశాలలు మూతపడ్డాయి. నిరసన చేపట్టిన ఏబీవీపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ..ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. బకాయిలు అందక పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "స్కాలర్ షిప్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదు.. విద్యార్థుల హక్కు" అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ, లోకేష్, జైపాల్, మల్లేష్, వివేకానంద, కార్తీక్, యశ్వంత్, మణి, నాని, సన్నీ, ఫెరోజ్, ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ తెలుగు విభాగం ఆధ్వర్యం లో మంజీరనాదం

రెండవ సెమిస్టర్ తెలుగు పాఠ్యాంశాల పై విస్తృతోపన్యాసాలు



**ఉప్పల్,జులై14,(ప్రజాజ్యోతి)** రెండవ సెమిస్టర్ లో ద్వితీయ భాషగా తెలుగుని చదువుతున్న విద్యార్థుల కోసం వారి పాఠ్య ప్రణాళిక లోని పలు అంశాలపై విషయ నిపుణలచేత విస్తృత ఉపన్యాసాలు ఇప్పించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ కార్యక్రమాన్ని ఆరంభించగా, తెలుగు సహాయ ఆచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు. బిజెఆర్ జడిసి నారాయణగూడ తెలుగు ఆచార్యులు డా. రాపోలు శ్రీనివాస్ పోతన భాగవతంలోని ప్రహ్లాద చరిత్రపై ప్రసంగించారు. నల్గొండ ఎన్ జి ప్రభుత్వ కళాశాల తెలుగు సహ ఆచార్యులు డా. వెల్దండి శ్రీధర్ బిరుదురాజు రామరాజు రాసిన తెలుగు వీరుడు నవల పై విస్తృత ఉపన్యాసం చేశారు. విద్యానగర్ లోని శ్రీ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు సహ ఆచార్యులు డా.పెబ్బేటి మల్లికార్జున్ మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానం కావ్యంపై విస్తృత ఉపన్యాసం చేశారు. బిజెఆర్ జడిసి నారాయణగూడ తెలుగు సహాయ ఆచార్యులు తెలుగు ఛందోవైవిధ్యాలు, అలంకార శాస్త్రం పై ప్రత్యేక ప్రసంగం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లి తెలుగు సహాయాచార్యులు డా.కె.లక్ష్మయ్య శ్రీనాథుడి శృంగారనైషథంలోని నలదౌత్యం అనే కథపై ప్రసంగించనున్నారు. విస్తృతోపన్యాసాలు చేసిన ఆచార్యులని సన్మానించుకున్న కళాశాల బృందంలో అంతర్గత నాణ్యతా ప్రమాణాల సమన్వయ కర్త వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్యనారాయణ, విద్యావిషయ సమన్వయ కర్త కె.గీత, డా.ఎన్.రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, డా.ఎస్ యమునారాణి, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్.చంద్రసాగర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమం పట్ల విద్యార్థులు సంతృప్తిని వెలిబుచ్చారు. వారికి రానున్న విశ్వవిద్యాలయ పరీక్షలకు ఉపయుక్తంగా ఉందని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిసిపి

సిబ్బంది పనితీరుపై ఆరా
క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా పనిచేయాలి
ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి
కుత్బుల్లాపూర్ ట్రాఫిక్ డిసిపి శేషాద్రిని రెడ్డి



**మేడ్చల్, జూలై 14 (ప్రజాజ్యోతి):** క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ నిబంధనలు అమలయ్యేలా పనిచేస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ జోన్ ట్రాఫిక్ డిసిపి శేషాద్రిని రెడ్డి అన్నారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను డిసిపి శేషాద్రిని రెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం సందర్శించారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న డిసిపి శేషాద్రిని రెడ్డికి మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ సీఐ మధుసూదన్ పుష్పగుచ్ఛం అండజేసి స్వాగతం పలికారు. అనంతరం మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో డిసిపి రోల్ కాల్ నిర్వహించి సిబ్బంది పనితీరు, వారికి ట్రాఫిక్ డ్యూటీలో ఎదురవుతున్న సమస్యలు అలాగే ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో రికార్డులను డిసిపి శేషాద్రిని రెడ్డి తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తూ, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్న వాహనదారులపై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రజలు వాహనాలను నడపాలని, నిబంధనలు ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు పరుశురాం, రమేష్, కాంతా రావు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చిలుక నగర్ డివిజన్ బాలేందర్ షాప్ ఎదురు వీధిలో నూతన డ్రైనేజీ పనులు ప్రారంభం



**ఉప్పల్,జులై14,(ప్రజాజ్యోతి)** చిలకనగర్ డివిజన్లోని బాలేశీధర్ షాప్ ఎదురు వీధిలో డ్రైనేజీ పనులు చిలుక నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలసి ప్రారంభించిన చిలుక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చాలా రోజుల నుండి డ్రైనేజ్ బయటకు రావడం వలన మురుగు వాసనతో చాలా ఇబ్బంది అవుతుందని మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ కు తెలియజేయడం జరిగింది వెంటనే స్పందించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో అధికారులతో మాట్లాడి కొత్తగా డ్రైనేజ్ లైన్ వేపిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి ,జల్లి మోహన్, మాస శేఖర్ సందేపల్లి శ్రీనివాస్ బాలేందర్,ఎండి షఫీ,నర్సింగ్ నేత,బాబా,కాలనీ వాసులు పాల్గొన్నారు

# కొత్తూరు భువన్ ట్యాక్స్ లో ఆస్తి పన్ను తగ్గించాలి

మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డికి వినతి పత్రం అందజేసిన కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్



**కొత్తూర్ జులై 14 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలో భువన్ ట్యాక్స్ ఆధారంగా విధించిన ఆస్తి పన్నును పునఃపరిశీలించి సవరించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డికి వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భువన్ ట్యాక్స్ అమలు తర్వాత గతంలో సుమారు రూ.10 వేలుగా ఉన్న ఆస్తి పన్ను రూ.20 వేలకు పెరిగిందని, ప్రస్తుతం కొన్ని ఆస్తులకు అది రూ.30 వేల వరకు చేరడంతో మధ్యతరగతి, సామాన్య కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. దీంతో పలువురు పన్ను చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.శంషాబాద్, షాద్‌నగర్ తదితర మున్సిపాలిటీలలో అమలులో ఉన్న ప్రజలకు అనుకూలమైన విధానాన్ని కొత్తూరు మున్సిపాలిటీలో కూడా అమలు చేయాలని,భువన్ ట్యాక్స్ ఆధారంగా నిర్ణయించిన ఆస్తి పన్నును సమగ్రంగా పునఃసమీక్షించి న్యాయమైన స్థాయికి తగ్గించాలని కమిషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్,మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మొర జనార్దన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఏపీలో స్టార్ హెల్త్ మెగా హెల్త్ క్యాంప్‌లు



**హైదరాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి) :** స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తమ 20 ఏళ్ల సేవల సందర్భంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మెగా హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తూ ప్రివెంటివ్ హెల్త్‌కేర్‌పై అవగాహన కల్పిస్తోందని స్టార్ హెల్త్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ కేబీబీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మంలలో ఇప్పటివరకు 5 వేల మందికిపైగా లబ్ధి పొందినట్లు చెప్పారు. క్యాంప్‌లలో బీఎమ్ఐ, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్, కంటి, దంత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్, మ్యాక్స్ విజన్, క్లోవ్ డెంటల్, యశోద, శ్రీకర, కిమ్స్, అర్చన హాస్పిటల్స్, ఆనంద ఇన్‌స్టిట్యూట్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. అలాగే విశాఖపట్నం, కర్నూలు, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్‌లలో సీఎస్ఆర్ కింద 'ఆరోగ్య సేవ కేంద్ర'(ఎఎస్కె) క్లినిక్‌లు సేవలందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఉచిత 24/7 వర్చువల్ డాక్టర్ సేవలు 'స్టార్ హెల్త్ కస్టమర్ యాప్' ద్వారా కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలి

అర్హులైన ప్రతి పౌరుడు ఓటర్ జాబితా సవరణలో భాగస్వాములు కావాలి
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, జూలై 14 (ప్రజా జ్యోతి) :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి అవసరమైన పత్రాలతో బూత్ స్థాయి అధికారులకు సమర్పించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. పాపిరెడ్డి నగర్ ప్రాంతంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు శ్రీ వీరాంజనేయ శివాలయం కమ్యూనిటీ హాల్ వద్ద బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉండి ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఫారాలు నింపడంలో లేదా అవసరమైన పత్రాల సమర్పణలో ఏవైనా సందేహాలు ఉంటే అక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ ద్వారా సహాయం పొందవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకుని తమ ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేసుకోవాలని శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన పలువురు ఓటర్ల సందేహాలను నివృత్తి చేసి, ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేయించి బూత్ స్థాయి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎసిరెడ్డి భూపాల్ రెడ్డి, టీవీ పద్మ, డాకురి అక్కిరెడ్డి, శోభకృష్ణా రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే బూత్ స్థాయి అధికారులు రాణి, స్వాతి, స్వర్ణలత, రజని, శకుంతల, సంగీత, శైలజలతో పాటు బూత్ స్థాయి ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం

ఎస్ఐఆర్ పత్రాల ఫిల్లింగ్ ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జూలై 14 (ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని బాలనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీలలో నిర్వహిస్తున్న ఓటరు వెరిఫికేషన్, పత్రాల ఫిల్లింగ్ ప్రక్రియను బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో కలిసి వెరిఫికేషన్ ప్రక్రియను సమీక్షించారు. ఓటర్లకు అవసరమైన సూచనలు అందిస్తూ, తమ వివరాలను సక్రమంగా ధృవీకరించుకుని అవసరమైన పత్రాలను పూర్తిగా సమర్పించాలని అవగాహన కల్పించారు. అలాగే ఫారం నింపే ప్రక్రియ పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఓలు), కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలి

రూ. 8 వేల కోట్ల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి
ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేసిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



**కూకట్ పల్లి, జూలై 14 (ప్రజా జ్యోతి) :** ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం, జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం, జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఫీజుల బకాయిల 8వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, పాత విధానం కొనసాగించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జి బ్రహ్మేంద్ర, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, గుజ్జ సత్యం, నీలగోపాల్, మల్లేష్ యాదవ్, రామ్మూర్తి గౌడ్, పృధ్వి గౌడ్, నిఖిల్, గోపాల్, సిహెచ్ ప్రకాష్, ఉద్యమ గాయకులు రామలింగం బృందం తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

# వీరభద్ర పూజ స్టోర్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 14 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు లోని శు భోదయ కాలనీ రోడ్ నెంబర్ 1 సమీపంలో గల వీరభద్ర పూజ స్టోర్ నిర్వాహకులు గుండా నరసింహ,జ్యోతి రాణి, దాచేపల్లి శ్రీనివాసులు,రజిత ఆధ్వర్యంలో అమావాస్య సందర్భాన్ని పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెర్ల వీరేశం, కాసం వెంకటయ్య, యమసాని శ్రీనివాస్, పల్లెర్ల సంతోష్, పల్లెర్ల సాయికుమార్, గుండా వినయ్, గుండా సాయి, ఉప్పు వేణు, ఉప్పల రమేష్, వెంకటేశం, కిషన్, నల్లగొండ యాదయ్య, రామలింగం సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రతినెల అమావాస్య రోజున ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# యువ సంగ్రామ సదస్సుకు తెలంగాణ యువత భారీగా హాజరవ్వాలి...

**ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి, మోస పూరిత హామీలపై సమర శంఖం పూరించాలి : బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ ద బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శంభీపూర్ రాజు**




**కుత్బుల్లాపూర్ జులై 14(ప్రజా జ్యోతి )** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న "యువ సంగ్రామ సదస్సు" విజయవంతం కోసం చేపట్టవలసిన కార్యాచరణపై పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు సభ విజయవంతానికి సంబంధించి పలు సూచనలు, దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయకుండా నిరుద్యోగ యువత ఆశలను వమ్ము చేసిందని విమర్శించారు.

ప్రాజెక్టుల్లో తగినంత నీరు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు విడుదల చేయకుండా పంటలు ఎండిపోయే పరిస్థితులు సృష్టించి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.

గత రెండున్నరేళ్లుగా ఉద్యోగులు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఎన్నికల సమయంలో మహిళ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యువజన తదితర వర్గాల పేరుతో 13 డిక్లరేషన్లు ప్రకటించినప్పటికీ, వాటిలో ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యోగులు, ఆటో కార్మికులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వారిపైనే ఒత్తిడి తెచ్చి, కేసుల బెదిరింపులతో భయపెట్టే ధోరణి అవలంబిస్తోందని అన్నారు.

ప్రజలు ఇచ్చిన పాలనా కాలంలో ఇప్పటికే సగానికి పైగా పూర్తయిందని, అయినప్పటికీ ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.సంక్షేమ పథకాలను కూడా కొనసాగించలేని నిస్సహాయ స్థితిలో ఉంది ఈ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం. అబద్ధపు హామీలతో నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ యువత సిద్ధం కావాలి. యువతకు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి వారి హక్కుల కోసం పోరాడేందుకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటూ పోరాడుతుందని స్పష్టం చేశారు.

"కాంగ్రెస్ అంటేనే మోసం -- మోసం అంటేనే కాంగ్రెస్" అనే పరిస్థితి ఏర్పడిందన్నారు. 2023 జూలై 18న హైదరాబాద్‌లో ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రకటించిన యూత్ డిక్లరేషన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలు ఇచ్చినా, దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఒక్కటీ అమలు కాలేదని అన్నారు.నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని, యువతకు ప్రత్యేక ఆర్థిక సహాయ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిన హామీలను కూడా ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.యూత్ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర యువతను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "యువ సంగ్రామ సదస్సు" వేదికగా నిలదీస్తామని, ఎన్నికల హామీలను నిరంతరం గుర్తు చేస్తూ ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

అందువల్ల ఈ నెల 18వ తేదీన సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే యువ సంగ్రామ సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి యువత, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగం, విద్యార్థి విభాగం ప్రతినిధులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కాలేజీ ఏర్పాటుని వ్యతిరేకిస్తూ నిరసన

**రెసిడెన్షియల్ ఏరియాలో కాలేజీ ఏర్పాటు**
**ఎలాంటి పర్మిషన్లు లేకుండానే యదేచ్ఛగా క్లాసుల నిర్వహణ**
**నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు, కాలనీ వాసులు**




**ఉప్పల్,జులై14,(ప్రజాజ్యోతి)** హబ్సీగూడ డివిజన్ స్ట్రీట్ నంబర్ 8లోని నవోదయ కాలనీలో నూతనంగా ఆదిత్య డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ.. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ నేతలు కాలేజీ ఎదుట నిరసన చేపట్టారు. కాలేజీకి వెళ్ళే దారి మూసివేసి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెసిడెన్షియల్ ఏరియాలో కాలేజీని ఏర్పాటు చేయడం ద్వారా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని, చుట్టు పక్కల వారికి ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని పలుమార్లు కాలేజీ యాజమాన్యానికి స్పష్టం చేసినప్పటికి, వినిపించుకోకుండా క్లాసులు నిర్వహించేందుకు ప్రయత్నించడాన్ని తప్పుబట్టారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా కాలేజీని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భద్రా రెడ్డి తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగి రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, హబ్సీగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, సీనియర్ నాయకులు మురళీ కృష్ణ ముదిరాజ్, రాజు నాయక్, కిషన్ నాయక్, జావేద్, గుండు రాజన్న, మాలు నాయక్, గంగా యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, సుమన్ నాయక్, సాయి కుమార్, సాయి కిరణ్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత కేంద్ర సహాయ మంత్రి సురేష్ గోపి

**పరిసరాల పరిశుభ్రతకు స్వచ్ఛమైన గాలి కోసం 'స్వచ్ఛత పక్వాడ' కార్యక్రమం**
**గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి):** మా కే నామ్ ఏక్ పేడ్ కార్యక్రమంలో మొక్కలు నాటిన కేంద్ర సహాయ మంత్రి, ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 15 రోజుల పాటు నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్వాడ ప్రత్యేక పారిశుధ్య, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ బాలికల,బాలుర పాఠశాలలో తెలంగాణ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమానికి కేంద్ర పెట్రోలియం,సహజ వాయు శాఖ,కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి, ప్రముఖ సినీ నటుడు సురేష్ గోపి,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మా కే నామ్ ఏక్ పేడ్ కార్యక్రమంలో భాగంగా అతిథులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సందేశమిచ్చారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, పచ్చదనం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ఏక్ పేడ్ మా కే నామ్ పిలుపు దేశవ్యాప్తంగా పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తోందని పేర్కొన్నారు.తల్లి గౌరవార్థం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతికి మన వంతు సేవ చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు.స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీపీసీఎల్ భరత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రాష్ట్ర హెడ్ ఎల్‌పీజీ నిరంజన్ కుమార్,ఆంధ్రప్రదేశ్ �డ తెలంగాణ జనరల్ మేనేజర్ రిటైల్ జగన్నాధ రావు, హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిటైల్ షెఫాలీ సింగ్,ఐఓసీఎల్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డ స్టేట్ హెడ్ శ్రీ పీయూష్ మిట్టల్,హెచ్‌పీసీఎల్ హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ జోనల్ హెడ్ సుశీల్ కుమార్,పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన,సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆలయ 20 వార్షికోత్సవంలో పాల్గొన్న కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ జులై 14(ప్రజా జ్యోతి )**జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని కూన మాలక్ష్మీనగర్ లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ 20 వార్షికోత్సవానికి లిబి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్. ఆలయ కమిటీ చైర్మన్. మహంకాళి. కూన మహాలక్ష్మి నగర్ కమిటీ అధ్యక్షులు. ఎర్ర లక్ష్మయ్య. వెంకటేష్. శ్రీనివాస్. గిరిబాబు. హనుమయ్య. దుర్గయ్య. గుంజ నరసింహ. శివ యాదగిరి. రంగయ్య వెంకట్ తిరుపతయ్య. స్వామి. విట్టల్ ముదిరాజ్ విట్టల్ గౌడ్. రాజేష్ సన్నీ. తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన రాజీవ్ గాంధీ నగర్ నూతన కమిటీ సభ్యులు




**కుత్బుల్లాపూర్ జూలై 14(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్ నగర్ డివిజన్ లో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ నగర్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీ అజయ్ కుమార్ , స్థానిక లిమాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అజయ్ కుమార్ రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన శ్రీ కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి, అశోక్, వేణుగోపాల్, మహిపాల్ రెడ్డి, వెంకటేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశ్రీశ్రీ పాండురంగ గో సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా గోపూజ



**ఉప్పల్,జులై14,(ప్రజా జ్యోతి):** శ్రీశ్రీశ్రీ పాండురంగ గో సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా గోపూజ నిర్వహించడం జరిగింది అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దాత ఇలిటం నరసింహ రెడ్డి,గోశాల కమిటీ సభ్యులు వారిని గౌరవంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరసింహారెడ్డి మాట్లాడారు గోసంపద మన దేశ సంపదగా భావించాలని కోరారు వీలైన వాళ్ళు ప్రతి ఇంట్లో ఒక ఆవును పెంచాలని మానవాళి ఆరోగ్యాని కి ఎంతో మంచిదని వారు తెలియజేశారు ఆవు పాలు ఎంతో ఆరోగ్యకరమని వారు అన్నారు,పాండురంగ గోశాలను అభివృద్ధి చేయుటకు నా వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి,పామేని కృష్ణయ్య అడ్వకేట్ రాపోల్ మహేందర్ నరేందర్ రాజు తదితరులు గో సేవకులు పాల్గొనడం జరిగింది . జై గోమాత

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**కొంపల్లి, జూలై 14 న్యూస్ :-(ప్రజాజ్యోతి )** ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను దూల్లపల్లి 289వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులు, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఓటరు నమోదు, పేరు సవరణ, చిరునామా మార్పు, తొలగింపు వంటి సేవలను పొందాలని సూచించారు. ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 289వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు,బైరి భాస్కర్ గౌడ్,మాజీ పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ గారశే నరేందర్ రాజు, బోగారం వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మోహన్ రావ్,నాగేష్, మల్లేష్, సాయిబాబా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు రీయర్మెంట్ సత్యాగ్రహ దీక్ష విజయవంతం

సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం

ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఫీజు రీయర్మెంట్ సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి):** ఫీజు రీయర్మెంట్ సాధనకై ఆర్. కృష్ణయ్య హైదారాబాద్ లోనీ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్షచేపట్టారు. ఈ దీక్షకు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మద్దతు తెలిపారు.ఆర్. కృష్ణయ్యతో పాటు దీక్షలో కూర్చున్నారు.ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఫీజు బకాయిల స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని,పాత విధానం కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీగా తరలి వచ్చి మద్దతు ప్రకటించారు. ఈ సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు విచ్చేసినారు , తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం,తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్ , శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు,బీసీ యువజన నాయకులు భేరి చంద్రశేఖర్ యాదవ్, మరియు బిసి సంఘాల నాయకులు కార్యకర్తలు యువజనులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని వారు తెలిపారు.

# ఆర్యవైశ్య సంఘం అమావాస్య అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొనిక


శ్రీ వాసవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ప్రారంభం



**బోయిన్ పల్లి,జూలై 14.(ప్రజా జ్యోతి):** బోయిన్ పల్లి లోని శ్రీ వాసవి చారిటబుల్ ట్రస్ట్, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం మహోన్నతమైన సేవ అని అన్నారు. సమాజ సేవా భావంతో ప్రతి అమావాస్య రోజున ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ వాసవి చారిటబుల్ ట్రస్ట్, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులను అభినందించారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవా స్ఫూర్తిని చాటుతున్న నిర్వాహకుల కృషి ఆదర్శనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, ప్రాజెక్ట్ చైర్మన్ ఎలకంటి సత్యమూర్తి, సంఘం అధ్యక్షుడు గాదే శంకర్, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు పబ్బా నాగరాణి, రామకృష్ణ, పూర్ణచందర్, శ్రీనివాస్, బుర్రి యాదగిరి, గణేష్, దేవేందర్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు





**ఉప్పల్,జూలై14,(ప్రజా జ్యోతి)** ఉప్పల్ బాగా ఎత్తులో స్వయంభుగా వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు అనంతరం భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వాదాలు పొందారు, సందర్భంగా ఆలయ పూజారి రామకృష్ణారావు పంతులు కన్నయ్య పంతులు మాట్లాడుతూ వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు ఈనెల 15న ప్రారంభమవుతాయ ని ఉదయము సాయంత్రము కుంకుమార్చన తోపాటు ఆలయంలో పూజలు ఉంటాయని రేపు మొదటి రోజు సందర్భంగా వారాహి మాత హోమం ఉంటుందని తెలియజేశారు

# మల్లాపూర్ డివిజన్లో ఏరులై పారుతున్న నిధుల వరద

మల్లాపూర్ డివిజన్ కు 5 రోజులో 3.5 కోట్ల రూపాయల నిధులు మంజూరు



**ఉప్పల్,జులై14,(ప్రజా జ్యోతి)** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నగారి సాకారం తో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి నగర్ ఓల్డ్ మీర్పేట వరకు బాక్స్ డ్రిన్ కి సుమారు 2.7 కోట్లు మంజూరు ఐన సదర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు జెమిలా బేగం మాజీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ జిల్లా కార్యదర్శిలు దంతూరి రాజు గౌడ్, కోయగూర బాలరాజ్ గౌడ్ ,చౌదరిపల్లి పర్వతాలు సినియర్ నాయకులు , నెమలి అనిల్,పీజీ సుదర్శన్, మెరుపుల బాలరాజ్, బెల్లం శ్రీను, జాని పాషా, పంజాల శ్రీనివాస్, సురేష్ గౌడ్, మక్తల రాజు గౌడ్, జాన్ వేణు, టిల్లు ముదిరాజ్,నిక్కి, కోయిలకొండ రాజేష్, షేక్ అన్వర్, ఎండీ అన్వర్ ,అక్బర్, మహిళా నాయకురాలు, శైలజ ఇంతియాజ్, సోనీ, లావణ్య సునీత , ఇష్రాత్ భాను, అశు, డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం వినేష్ యాదవ్ , మైథిల్, విజయ్ గౌడ్, కాలనీ నాయకులు ,కాలనీ వాసులు పాల్గొన్నారు..

# మేడ్చల్లో గంజాయి రాకెట్ బట్టబయలు

పరారీలో ప్రధాన నిందితుడు



**మేడ్చల్, జూలై 14 (ప్రజాజ్యోతి)** మేడ్చల్ పోలీసులు గంజాయి విక్రయాల ముఠాను ఛేదించి ఒడిశాకు చెందిన అలోక్ సర్కార్‌ను మంగళవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ.1 లక్ష విలువైన రెండు కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. కిస్తాపూర్‌లో నివాసముంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న అలోక్ సర్కార్, తన స్నేహితుడు సోహైల్ సహకారంతో ఒడిశా నుంచి గంజాయిని తెప్పించి విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సోహైల్ పరారీలో ఉండగా, అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాల టీజేఏసీ ఉద్యమకారుల సమావేశం

తెలంగాణ అమరుల జ్యోతి వద్ద కె.కె కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.



**శేరిలింగంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్నగర్ జిల్లాలలో టీజేఏసీ ఉద్యమకారులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి చైర్మన్ కె. కేశవరావు,కె.కె కమిటీ సభ్యులు ప్రొఫెసర్ ఎం. కోదండరామ్,రాములు నాయక్,మోతె శోభన్ రెడ్డి తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ టి.జె.ఎ.సి చైర్మన్ డా.ఎ. శ్రీధర్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ కోఆర్డినేటర్ రామగిరి ప్రకాష్, ఉప్పు సుధాకర్ , టీఎన్జీవో నాయకురాలు వై.గీత రాణి, శ్రీనివాస చారి,రాజ్ మహేందర్ రెడ్డి,గంధం రాములు ,రోషం బలు, వి. మాధవ్,గుడిసె రూబీ స్టీవెన్ సన్, బండి రమేష్ ,కొత్త విద్య సాగర్,ఎం.నర్సయ్య,పి వెంకన్నా ,విద్య వెంకట్,మారుతి సాగర్, శ్రీనివాస్ పటేల్ , వెంకన్నా,జై ప్రకాష్,రంగారెడ్డి,వినయ్, లాలయ్య,దయ సాగర్,వాసు దేవ్ రావు,అశోక్ రెడ్డి,ఆంజనేయులు పాల్గొని ఉద్యమకారులను గుర్తించడం గురించి సూచనలు ఇచ్చారు.తెలంగాణ రెండో దశ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించడం కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదు, అది వారి త్యాగాలకు ఇచ్చే గౌరవం. 2014 జూన్ 2వ తేదీ వరకు పనిచేసిన వారే ఉద్యమకారులు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన 250 గజాల స్థలం, రూ. 25,000/- పెన్షన్, వైద్య కార్డులు, కార్యకర్త గుర్తింపు కార్డులు అసలైన ఉద్యమకారులకు అందాలి అని వారు తెలిపారు.

# నీటిని ఆదా చేయడం అందరి బాధ్యత

మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి

చేవెళ్ల ప్రభుత్వ పాఠశాలలో 'క్యాచ్ ది రైన్' అవగాహన కార్యక్రమం.. విద్యార్థులతో ప్రతిజ్ఞ




**చేవెళ్ల జూలై 14(ప్రజా జ్యోతి):** భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పరిరక్షించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'క్యాచ్ ది రైన్' అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు బ్యానర్ల ద్వారా వర్షపు నీటిని వృథా కాకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాల్లోకి మళ్లించే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరి రక్షణతో పాటు నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ జీవన విధానంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పర్యావరణ పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కాసుల రాములు గౌడ్, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, మేనేజర్ ఉమేందర్ సింగ్, ఏఈ సాహితి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ పెద్దచెరువు ఆక్రమణలు తొలగింపు

-2180 గజాల మేర చెరువు పరిధిలోకి తెచ్చిన హైడ్రా







**ఉప్పల్,జులై14,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ పెద్ద చెరువు ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. రామంతాపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ విస్తీర్ణం 30 ఎకరాలు కాగా.16 ఎకరాల వరకూ కబ్జాకు గురైంది. ఇందులో 12 ఎకరాల్లో శాశ్వత కట్టడాలు వచ్చాయి. వీటి జోలికి వెళ్లకుండా మరో 4 ఎకరాల మేర తాత్కాలిక షెడ్డులు, గుడిసెలుంటే వారికి డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరుకు హైడ్రా సిఫారసు చేసింది. ఇలా మొత్తం 18 ఎకరాల మేర చెరువును అభివృద్ధి చేస్తున్న క్రమంలో 1900 గజాల మేర జీ ప్లస్ 2 నిర్మాణంలో ఉన్న వాణిజ్య భవనంతో పాటు.. 280 గజాల మేర ఉన్న ఆటో గ్యారేజీని కూడా హైడ్రా మంగళవారం తొలగించింది. వర్షాకాలం చెరువు నిండితే గుడిసెలు మునిగిపోయేవి. అక్కడ నివసిస్తున్న వారు ప్రతి ఏటా చాలా అవస్థలు పడుతుండేవారు. చెత్త సేకరణతో పాటు.. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మంజూరీకి హైడ్రా సిఫారసు చేయగా.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన విషయం విధితమే. ప్రభుత్వం కూడా కేటాయింపులో ప్రాధాన్యం ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంది. దాదాపు రూ.19 కోట్లతో రామంతాపూర్ పెద్దచెరువును అభివృద్ధి చేస్తున్న క్రమంలో ఎఫ్‌టీఎల్ విస్తరణ పనులకు ఆటంకాలు తొలగాయి. రామంతాపూర్ చెరువు అభివృద్ధి పనుల్లో ఎలివేషన్‌కు ఈ ఆక్రమణలు తొలగింపు ఉపయోగపడనుంది.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి: బీఎల్‌వోలకు పులి శివకుమార్ గౌడ్ సూచన




**బాలానగర్, జూలై 14 (ప్రజా జ్యోతి) :** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణను మరింత వేగవంతం చేయాలని బాలానగర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ సూచించారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ పరధిలోని రాజు కాలనీ గాంధీ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఎల్‌వోలు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీతో పాటు పూరించిన ఫారాల స్వీకరణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఫారాలు నింపే సమయంలో ఓటర్లకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ, ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. సేకరించిన ఫారాలను ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలకు సూచించారు. అలాగే, అందుబాటులో లేని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి సంబంధిత సూపర్వైజర్లకు అందించాలని పేర్కొన్నారు. అనంతరం బాలానగర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్, డిజిటలైజేషన్ ప్రక్రియలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేస్తూ, ఎన్యుమరేషన్ ఫారాలను సరైన విధంగా ఎలా పూరించాలో వివరించి అవగాహన కల్పించారు.

# రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం

దళిత, గిరిజనుల సమస్యల పరిష్కారమే కమిటీ ప్రధాన లక్ష్యం: ఉప్పరి శ్రీనివాస్

అట్రాసిటీ చట్టం అమలులో సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపు




**మొయినాబాద్:జూలై 14 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లాలో దళిత, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల నియమితులైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం-1995 అమలు పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ కమిటీ దళితులు, గిరిజనుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ చట్ట అమలును పర్యవేక్షించాలని కోరారు. ఈ కమిటీ పూర్తిగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమం, భద్రత, న్యాయ పరిరక్షణ కోసం పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంలో సభ్యులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బ్యాగరి రాజు, కొంకంటి విజయ్ కుమార్, కోరే యాదగిరిరావు, పెంటనోళ్ల నర్సిములు, లాక్‌పతి నాయక్, కొట్టం సంపత్ కుమార్, గార్లపల్లి బాల్‌రాజ్, సింగారం సుమన్ తదితరులు పాల్గొన్నారు,

# మల్కాజిగిరిలో 'సహచరి'కు శ్రీకారం

స్వయం సహాయక మహిళా సంఘాలతో పోలీస్--ప్రజల భాగస్వామ్యానికి కొత్త వేదిక.

రాష్ట్రంలోనే తొలి కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం

**బోయిన్ పల్లి,జూలై 14.(ప్రజాజ్యోతి):** మహిళల భద్రత, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా చేపట్టిన వినూత్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం 'సహచరి' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్, ఎం ఈ పి ఎం ఏ, ఎస్ ఇ ఆర్ పి సంయుక్త ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మల్కాజిగిరి జోన్ పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యుల కోసం బోయిన్‌పల్లిలోని ఇంపీరియల్ గార్డెన్, ఎల్‌బీనగర్, ఉప్పల్ జోన్ల మహిళల కోసం నాగోల్‌లోని శుభం కన్వెన్షన్లో కార్యక్రమాలు నిర్వహించారు.కమిషనరేట్ పరిధిలోని సుమారు 3,000 మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలకు చట్టపరమైన హక్కులు, వ్యక్తిగత భద్రత, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, అత్యవసర సేవలు, పోక్సో, ఎన్‌డీపీఎస్ చట్టాలు, కమ్యూనిటీ పోలీసింగ్, భరోసా కేంద్రాలు, షీ టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ల సేవలపై సమగ్ర అవగాహన కల్పించారు. నేరాలను నిర్భయంగా పోలీసులకు తెలియజేయడంతో పాటు తమ పరిసరాల్లో భద్రతపై అవగాహన పెంచే 'కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్లుగా' మహిళలు పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ మాట్లాడుతూ, సమర్థవంతమైన పోలీసింగ్‌కు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు.మహిళలు ఎలాంటి భయాందోళనలు లేకుండా పోలీసులను సంప్రదించి తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. 'సహచరి' కార్యక్రమం ద్వారా కాలనీలు, బస్తీల స్థాయిలో సమాచార వ్యవస్థ బలోపేతమై, నేరాలను ముందుగానే గుర్తించి మహిళలు, పిల్లల భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు పోలీస్--ప్రజల మధ్య విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఎం ఈ పి ఎం ఏ అదనపు మిషన్ డైరెక్టర్ డా. ఎన్. యాదగిరి రావు మాట్లాడుతూ, ప్రతి నెల నిర్వహించే స్వయం సహాయక మహిళా సంఘాల సమావేశాల్లో భద్రతకు సంబంధించిన



అంశాలను చర్చించి, ఈ కార్యక్రమం ద్వారా పొందిన అవగాహనను మరింత మందికి చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చి. శ్రీధర్, ఐపీఎస్ (డీసీపీ--మల్కాజిగిరి జోన్), కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ (డీసీపీ ట్రాఫిక్--×), కె. సురేష్ కుమార్, ఐపీఎస్ (డీసీపీ ఉప్పల్), డా. బి. అనురాధ, ఐపీఎస్ (డీసీపీ ఎల్‌బీనగర్), టి. ఉషారాణి (డీసీపీ మహిళా భద్రత విభాగం), ఎ. లక్ష్మి (డీసీపీ--ఎస్‌వోటీ)తో పాటు అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్, ఎం ఈ పి ఎం ఏ, ఎస్ ఇ ఆర్ పి అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడు ఆకాష్ రాజ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ జూలై 14 ప్రజా జ్యోతి** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుడు రాకేష్ గౌడ్ కుమారుడు ఆకాష్ రాజ్‌ను మంగళవారం పరామర్శించారు. అల్వాల్ డివిజన్‌లోని బీహెచ్ఈఎల్ కాలనీలో నివాసముంటున్న ఆకాష్ రాజ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆకాష్ రాజ్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు.
ఎమ్మెల్యే మానవతా దృక్పథాన్ని కుటుంబ సభ్యులు అభినందిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్



రెడ్డి, నేమూరి శ్రీధర్ గౌడ్, డోలి రమేష్, పవన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ వీకర్ సెక్షన్ బస్తీలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆకస్మిక పరిశీలన

**అల్వాల్ జూలై 14 ప్రజా జ్యోతి** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ డివిజన్ పరిధిలోని రాజీవ్ వీకర్ సెక్షన్, స్టేషన్ బస్తీలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్థానిక బస్తీవాసులతో కలిసి విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, సాలిడ్ వేస్ట్, డిబ్రిస్‌ను వెంటనే తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వైర్ల స్థానంలో ఆధునిక బంచ్ కేబుళ్లు ఏర్పాటు చేయడంతో పాటు వంగిపోయిన విద్యుత్ స్తంభాలను మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా బస్తీలో పారిశుద్ధ్య నిర్వహణను క్రమబద్ధీకరించాలని, తాగునీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు పగిలిపోయిన వాటర్ ట్యాంకును మరమ్మతు చేసి ఆధునీకీకరించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు ఓపెన్ ప్లాట్లలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సంబంధిత శాఖలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అన్ని శాఖల



సమన్వయంతో వేగంగా పరిష్కరించేలా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్, విద్యుత్ శాఖ లైన్‌మన్ చంద్రశేఖర్, జలమండలి ఇమ్రాన్, ఇరిగేషన్ శాఖ మణికంఠ, బీఆర్ఎస్ నాయకులు తోట నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, యాదగిరి, అరుణ్, హనుమంత్, రెహ్మత్ ఖాన్, శరణగిరి, స్థానిక బస్తీవాసులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు

రూ.40 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో రసూల్‌పుర ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక సౌకర్యాలకు శ్రీకారం



**బోయిన్ పల్లి, జూలై 14.(ప్రజా జ్యోతి):**ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని రసూల్‌పుర--గన్‌బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.40 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో ( ఎస్ డి ఎఫ్) చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో విద్యార్థుల కోసం ఆధునిక డైనింగ్ హాల్, మోడరన్ కిచెన్, సోలార్ పవర్ సిస్టమ్, ఆర్వో తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ సౌకర్యాలు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించబడనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేశ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని సౌకర్యాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందుతుందని అన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంతో పాటు ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓటర్ల కోసం ఇనుప మెట్లను అంద చేసిన: ఎండి కలీం



**శేరిలింగంపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి):** 2002 ఎన్నికల్లో ఓటు వేసిన ఓటర్లందరూ 2026 ప్రకారంగా అప్పటి నెంబర్లు మార్పులు చేర్పు లను చేస్తూ ఎన్నికల అధికారులు సూచించిన సూచనలతో రాష్ట్ర మంతటా జరుగుతున్న సార్ కార్యక్రమంలో భాగంగా హైదర్ నగర్ లో బిఎల్ఓ లు స్కూల్ బిల్డింగ్ లో కూర్చోవడం జరిగింది. ఇక్కడికి వస్తున్న పాత ఓటర్లలతో పాటు కొత్తవారు కూడా సార్ ఫారా లను నింపించే పద్ధతులు కొంత మంది బిఎల్ ఓ లకు అవగాహన లేకపోవడం ఓట ర్లకు జరుగుతు న్న అన్యాయాలను సరిదిద్దె వారు లేకపోవడంతో వారికి ఓటు రాకపో వడం ఇబ్బందిగా మారకూడదన్న విషయమై తన వద్ద ఉన్న కొంత మంది యువకు లను సైతం బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎండి కలీం భాయ్ ఏర్పాటు చేయడం జరిగింది.కాగా సోమవారం ఆల్విన్ కాలనీ డిప్యూటీ కమిష నర్ చాముండేశ్వరి మేడం తో ఈ విషయాన్ని ప్రస్తావించగా,తన సిబ్బంది సైతం పంపుతున్నానని తెలిపిందని తెలియజేశారు.ఏదే మైనాప్పటికీ ఓటర్ల హైదర్ నగర్ ప్రభుత్వ పాఠశాల నిర్మాణ దశలో ఉండడంతో బిఎల్ఓల దగ్గర రావాలంటే స్కూల్ బేస్మెంట్ ఎత్తుగా ఉండడంతో ఎక్కలేక దిగలేక ఇబ్బందులు పడుతున్న వారి కోసం రూ.12 వేలకు పైచిలు కు తన సొంత ఖర్చులతో ఇనుప మెట్లు నిర్మించి ఇచ్చానని తెలి పారు.దీంతో వచ్చే పోయేవారు చక్కగా దిగడం ఎక్కడం చేస్తుండ డం ఆయన ఎంతో సంతోషించడం తోపాటు వచ్చిన అధికారులుసైతం ఎండి కలీమ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో రామ్ నరేష్ నగ ర్ కాలనీ అధ్యక్షులు నక్క శ్రీనివా స్,న్యాయవాదులు (బీఆర్ఎస్)నా యకులు సిందం శ్రీకాంత్,ఎంఏ ఖదీర్, వెంకటేష్ యాదవ్,జమీ రుద్దీన్,ఆశు,బాబు జాకీర్ దస్తగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా స్టైఫండ్ లేదు..!

పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల విద్యార్థుల ధర్నా

హాస్టల్, తాగునీరు, మౌలిక వసతులూ కరవు



**చేవెళ్ల జూలై 14 (ప్రజా జ్యోతి):** ఆరు నెలలుగా స్టైఫండ్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కనీస మౌలిక వసతులు కూడా కల్పించడం లేదంటూ చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల విద్యార్థులు మంగళవారం కళాశాల, ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. స్టైఫండ్ ఇవ్వకపోవడమే కాకుండా తాగునీరు, హాస్టల్ వసతి, ఇతర మౌలిక సదుపాయాలు కూడా సరిగా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది రోజులుగా తమ సమస్యలను కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నా ఎలాంటి స్పందన లేదని, పైగా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కళాశాల యాజమాన్యానికి రాజకీయ అండదండలు ఉండటంతో తమ సమస్యలను బయటకు చెప్పుకునే పరిస్థితి లేకుండా ఒత్తిడి తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. స్టైఫండ్ పెండింగ్‌లో ఉండటంతో రోజువారీ ఖర్చులు, విద్యకు సంబంధించిన అవసరాలు తీర్చుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా స్టైఫండ్ అందడం లేదని, మరోవైపు మెస్ బిల్లును రూ.25 వేల నుంచి రూ.50 వేలకు పెంచారని తెలిపారు. అలాగే బస్సు ఫీజును కూడా పెంచారని ఆరోపించారు. విద్యార్థులపై పెరుగుతున్న ఆర్థిక భారం తగ్గించేలా యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# సమయం లేదు మిత్రమా...ఓటు హక్కే మన సర్వసం

ప్రతి ఓటరు 'ఎస్ఐఆర్' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బిజేపి యువ నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్



**తలకొండపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి)** ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అని తిరుమణి రాఘవేందర్ గౌడ్ అన్నారు.వెల్జాల్ గ్రామ పంచాయతీలో భవనంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా (ఎస్ఐ ఆర్) ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాఘవేందర్ పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రతి ఓటర్ కి ఎలాంటి అభ్యంతరాలు ఉన్న బిఎల్వోలకు,బిఎల్ఎలకు తెలపాలని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారాలు అందరు తీసుకొచ్చి బిఎల్వో ద్వారా పూరించి తమ ఓటును కాపాడుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరు ఓటు జాబితా సవరణ కార్యక్రమం సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు.ఓటు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని,నిర్లక్ష్యం చేయకుండా పేరు నమోదు,మార్పులు,చేర్పులు చేసుకోవాలని సూచించారు.ఓటు హక్కు మన బాధ్యత మన గుర్తింపు కావున ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఎన్యూమరేషన్ ఫామ్స్ తీసుకొని బిఎల్ఓలకు ఇవ్వాలని తెలిపారు.ఫామ్స్ నింపి ఇవ్వకపోతే మీ ఓటు హక్కు మీరు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు..

# ప్రజాసేవలో మరో అడుగు.. 200 గొడుగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూలై 14 ప్రజా జ్యోతి** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో భాగంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అల్వాల్‌లో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 200 గొడుగులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్ అధ్యక్షుడు వాసుదేవన్, కార్యదర్శి కౌశిక్ కటూరి, సభ్యుడు దుర్గా ప్రసాద్ సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలోని వివిధ వర్గాలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సేవలను అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. వర్షాకాలంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, చిన్నారులకు గొడుగులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రోటరీ క్లబ్ ప్రతినిధులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# అమావాస్య వేళ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

నల్లపోచమ్మ, కట్టమైసమ్మ ఆలయాల్లో అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గణేశ్



**బోయిన్ పల్లి,జూలై 14.(ప్రజా జ్యోతి):**అమావాస్యను పురస్కరించుకుని న్యూ బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్టాలోని శ్రీ కట్టమైసమ్మ ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేశ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేశ్ మాట్లాడుతూ, ఆలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి, సామాజిక ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. అన్నదానం మహాదానమని, భక్తులకు నిస్వార్థంగా సేవ చేస్తున్న ఆలయ కమిటీల సేవలు అభినందనీయమని అన్నారు. ఇలాంటి ధార్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో సత్సంకల్పాలను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాశ్ బాటియా, సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు ఆజిత్, నర్సింహ, దుర్గయ్య, ప్రేమ్ ముదిరాజ్, రామారావు, క్రాంతి, అరుణ్ యాదవ్, విట్టల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలిగా వడ్ల మంజుల

మహిళల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని వెల్లడి



**చేవెళ్ల జూలై 14(ప్రజా జ్యోతి):**మహిళల హక్కుల పరిరక్షణ, వారి అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షురాలు వడ్ల మంజుల అన్నారు. రాజేంద్ర నగర్‌లో నిర్వహించిన ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రంగారెడ్డి జిల్లా మహాసభల్లో ఆమెను జిల్లా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు..

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి..

ఇందిరా పార్కు వద్ద సత్యగ్రహ దీక్ష చేపట్టిన ఆర్.కృష్ణయ్య..

దీక్షలో పాల్గొన్న తలకొండపల్లి మండల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్..



**తలకొండపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని నిరసిస్తూ..హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షను మంగళవారం చేపట్టారు.దీక్షకు సంఘీభావంగా తలకొండపల్లి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్ దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోందని ఆయన ఆరోపించారు.విద్యార్థుల జీవితాలతో ఆటలోద్దని తెలిపారు.సుమారు రూ.8 వేల కోట్ల బకాయిలు విడుదల కాకపోవడంతో రాష్ట్రంలోని దాదాపు 14 లక్షల మంది విద్యార్థుల ఉన్నత విద్య తీవ్రంగా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు..

# మదర్సా సమీపంలో కొత్త మ్యాన్‌హోల్స్ ఏర్పాటు

స్థానికుల సమస్యకు పరిష్కారం

మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు నివాసితుల కృతజ్ఞతలు





**బోయిన్ పల్లి,జూలై 14. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 262వ డివిజన్ పరిధిలోని మదర్సా సమీపంలో దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్ కారణంగా స్థానికులు చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానికులు మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్ స్థానంలో కొత్త మ్యాన్‌హోల్స్ మంజూరు చేసి ఏర్పాటు చేయించారు.దీంతో ప్రమాదకర పరిస్థితులు తొలగిపోయి, స్థానికులకు ఎంతో ఊరట లభించింది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, వాహనదారులు సురక్షితంగా రాకపోకలు సాగించే అవకాశం ఏర్పడిందని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారానికి కృషి చేసిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, అలాగే ఈ వ్యవహారంలో చొరవ చూపిన నదీమ్, సంబంధిత అధికారులకు స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఇదే విధమైన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.స్థానికుల అవసరాలను గుర్తించి వేగంగా స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఆయన బృందం చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందించారు.

# హర్ దిల్ కీ ఫాంటసీతో షారుఖ్ ఖాన్‌ను కలిసిన 40 మంది విజేతలు




**హైదరాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి)** : ఐటీసీకి చెందిన సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నిర్వహించిన 'హర్ దిల్ కీ ఫాంటసీ' కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఎంపికైన 40 మంది విజేతలు ముంబైలో నిర్వహించిన ప్రత్యేక ప్రైవేట్ పార్టీలో బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్‌ను కలిసే అవకాశం పొందారని ఐటీసీ లిమిటెడ్ సన్‌ఫీస్ట్ మార్కెటింగ్ హెడ్ సూరజ్ కతూరియా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ '1 మిలియన్ ఫాంటసీస్' ప్రచార కార్యక్రమం ద్వారా 10 లక్షల మందికి పైగా వినియోగదారులకు బహుమతులు, ప్రత్యేక అనుభవాలు అందించగా, ఈ కార్యక్రమంలో విజేతలు షారుఖ్ ఖాన్‌తో ముచ్చటించి, ఫోటోలు దిగినట్లు చెప్పారు. ఈ ప్రచారంలో అమెరికా, యూరప్, థాయ్‌లాండ్ అంతర్జాతీయ పర్యటనలు, క్రూయిజర్ బైక్‌లు తదితర బహుమతులు కూడా అందించారని పేర్కొన్నారు. 2023లో ప్రారంభమైన 'హర్ దిల్ కీ ఫాంటసీ' వేదిక ద్వారా వినియోగదారుల ఆకాంక్షలను మరపురాని అనుభవాలుగా మలచడమే లక్ష్యమని తెలిపారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు జంగయ్య

ఉద్యోగాల భర్తీకై మహాధర్నా కరపత్రాలు విడుదల

నేడు సిపిఎం ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా

మహా ధర్నాలో నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



**యాచారం, జూలై 14 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వాలు నిరుద్యోగుల కోసం అమలు చేస్తున్న ఉపాధి కల్పన నైపుణ్యాభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఎక్కడ కనిపించకపోగా మెరుగైన ఫలితాలు ఇవ్వడం లేదని సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య చెప్పారు. ఉద్యోగాల భర్తీ కోరుతూ నేడు ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్నా కరపత్రాలను మంగళవారం చింతపట్లలో సిపిఎం నాయకులు విడుదల చేశారు. అనంతరం జంగయ్య మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ మహా ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో లక్షలు వెచ్చించి కాలం వెళ్లదీస్తున్నారని అయినా ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం కాలయాపన చేస్తూ నిరుద్యోగులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల తో పాటు నెలకు రూ. 5 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ మహా ధర్నా జరగనుందన్నారు. అన్ని గ్రామాల్లోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, శాఖ కార్యదర్శులు సిహెచ్ సత్యం, గిరికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ





**తలకొండపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై విద్యార్థులకు మంగళవారం ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి స్వీకారం చుట్టినట్లు రాంపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి జన్మదినం పురస్కరించుకొని తలకొండపల్లి మండలంలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న రాంపూర్,జంగారెడ్డి పల్లి,మెదక్ పల్లి నుండి కాలినడకన పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది.సైకిళ్లను పంపిణీ చేసిన డోనర్స్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి, గ్రామ 6వ వార్డు సభ్యులు తిక్కల జంగయ్య,మాజీ వార్డు సభ్యులు రంగారెడ్డి,మిద్దెల చిన్న హరిమోహన్ రెడ్డి,ముక్తాల స్వామి గౌడ్,కాకి లక్ష్మయ్య,మిద్దెల నారాయణ రెడ్డి,మాధు సుదర్శన్ రెడ్డిలు కలిసి దాదాపు రూ.60వేలతో కూడిన విలువైన సైకిళ్లను డొనేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్య ద్వారానే పేదరిక నిర్మూలన జరుగుతుందని వారు సూచించారు.ప్రభుత్వ పాఠశాల బలోపేతంకై మేమందరం మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి,మాజీ పాఠశాల చైర్మన్ కాకి కృష్ణ,మాజీ హనుమాన్ దేవాలయ చైర్మన్ ముక్తాల నర్సింహా గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,సీనియర్ నాయకులు మాధు నారాయణ రెడ్డి,నర్సింహా రెడ్డి,శ్రవణ్ కుమార్ రెడ్డి,చాకలి శ్రీను,పోలె పర్వతాలు,యువ నాయకులు మధు ప్రవీణ్ రెడ్డి,సంపంగి వెంకటేష్,కాకి శివ,తిక్కల శివ,రొయ్యల జగదీష్,చలిచీమల సతీష్,కే.సిద్ధు తదితరులున్నారు.

# ఎస్ ఐ ఆర్ సహాయ కేంద్రం ఏర్పాటు చేసిన కైతాపురం జితేందర్




**శేరిలింగంపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి అసెంబ్లీ , హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్ పేట్,సాయి నగర్,యూత్ కాలనీ,గంగారాం బస్తీ దవాఖాన వద్ద, భారతీయ జనతా పార్టీ హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ (సహాయ కేంద్రం) ఏర్పాటు చేయడం జరిగింది,స్థానిక ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాలను నింపడంలో సహాయం చేసి, అవసరమైన మార్గదర్శకత్వం అందించడం జరిగింది,ప్రతీ ఒక్క ఓటు తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి సమాచారంతో పూర్తి చేసి స్థానిక బి ఎల్ ఓ అధికారులకు ఇవ్వాలి అని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉదాహ్యక్షులు రాజు యాదవ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్,బీజేపీ నాయకులు శేఖర్ ముదిరాజ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్,బీజేపీ నాయకులు కార్తీక్ , నాగ్ మల్లేష్,లోకేష్,గోవర్ధన్ తదితర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967

# మీరు పాపం చేసి మా మీద నెడతారా..!

కొత్తూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నేత ఎం. శివశంకర్ గౌడ్

సిద్దాపూర్ భూములు కాలుష్య పరిశ్రమల తరలింపుపాపం "బిఆర్ఎస్ దే"

2018 టీఎస్ఐఐసీ పత్రాలలో మీరు సిద్ధాపూర్ కు చేసిన అన్యాయం కనిపించలేదా..?

ఇందిరమ్మ ఇచ్చిన భూములను బిఆర్ఎస్ పరిశ్రమల ఏర్పాటు పేరుతో లాక్కున్నారు

బినామీ పేర్లతో అదే భూముల్లో 9 కోట్లు అడ్డంగా దోచుకున్నారు

అధికారంలో ఉన్న ప్రజల పక్షానే..

కొత్తూర్ జులై 14 (ప్రజా జ్యోతి)ఆనాడు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం సిద్ధాపూర్ పేద ప్రజల భూముల విషయంలో అన్యాయంగా వ్యవహరించి కాలుష్యకార పరిశ్రమల తరలింపు పేరుతో వాటిని లాక్కుని చివరకు అదే భూములను బినామీ పేర్లతో 9 కోట్ల రూపాయలు వసూలు చేసి నాయకులు జేబులు నింపుకున్నది నిజం కాదా అని కొత్తూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ ఎం. శివ శంకర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా ఆయన పలు విషయాలు మీడియాకు వివరించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ పేద ప్రజలకు 200 ఎకరాలకు పైగా భూములను పంపిణీ చేస్తే ఆ భూములను కెసిఆర్ ప్రభుత్వం అడ్డంగా లాక్కుని దోచుకుందని అన్నారు. హైదరాబాద్ నగరం వెలుపల కాలుష్యకార పరిశ్రమల ఏర్పాటు పేరుతో సిద్దాపురం గ్రామాన్ని ఎంచుకొని ఆ భూములను ప్రజల నుండి బలవంతంగా లాక్కొని అందులో కాలుష్యకర పరిశ్రమలకు ఆనాటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని శివశంకర్ గౌడ్ అన్నారు. అంతేకాదు సదరు భూముల్లో 90 ఎకరాలలో బినామీ పేర్లు సృష్టించిన బిఆర్ఎస్ నాయకులు కొందరు 9 కోట్ల రూపాయలకు పైగా దండుకొని జేబులో నింపుకున్నారని శివశంకర్ గౌడ్ విమర్శించారు.

**ఇది నిజం కాదా..?**

2018 టీఎస్ఐఐసీ పత్రాలకు సంబంధించి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అనేక విషయాలు వెలుగులోకి తెచ్చారు. ఓఆర్ఆర్ వెలుపల కాలుష్య పరిశ్రమల ఏర్పాటుకు 233.10 ఎకరాల భూ సేకరణ ప్రతిపాదన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ప్రభుత్వ, అసైన్డ్ భూములను పరిశ్రమల పార్కు కోసం సేకరించాలన్న ప్రతిపాదన వెనుక అసలు ఉద్దేశం కాలుష్య పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపలికి తరలించడమేనని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ విమర్శించారు. 2018 నాటి టీఎస్ఐఐసీ అధికారిక పత్రాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ ఆనాటి బండారాన్ని బయటపెడుతున్నాయని అన్నారు. 2018 జూలై 24న టీఎస్ఐఐసీ ల్యాండ్స్ వింగ్ విడుదల చేసిన ఇంటర్ ఆఫీస్ మెమోతో పాటు జోనల్ మేనేజర్ డి.రవి జిల్లా కలెక్టర్‌కు పంపిన ఫారం-బీ పత్రంలో, సిద్దాపూర్ గ్రామ సర్వే నంబర్లు 361, 252, 278లో మొత్తం 233 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ, అసైన్డ్ భూమిని పరిశ్రమల పార్కు కోసం సేకరించాలని కోరారనీ ఈ పత్రాల్లో ఓఆర్ఆర్ వెలుపల కాలుష్య పరిశ్రమలను తరలించడం అనే ఉద్దేశాన్ని స్పష్టంగా పేర్కొన్నారన్నారు. ఇందుకోసం భూమి గుర్తింపు పూర్తయిందని, భూ సేకరణ ప్రక్రియను తెలంగాణ భూ సేకరణ చట్టం--2017 ప్రకారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆనాడు కోరినట్టు ఆధారాలతో సహా నిరూపిస్తానని చెప్పారు. అలాగే పరిశ్రమల ప్రాజెక్టును భూ సేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల నుంచి మినహాయించాలని ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య శాఖకు 2018 జూలై 23న లేఖ రాసినట్లు కూడా పత్రాల్లో ప్రస్తావించారనీ గుర్తు చేశారు.



ఇక జత చేసిన వివరాల ప్రకారం సిద్దాపూర్ గ్రామాల పరిధిలో మొత్తం 330.34 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, అందులో 233.10 ఎకరాలు అసైన్డ్ భూమి, 97.24 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నమోదైనట్లు పేర్కొన్నారు.

ఈ అధికారిక పత్రాలు వెలుగులోకి రావడంతో సిద్దాపూర్ భూముల సేకరణ ప్రతిపాదన, కాలుష్య పరిశ్రమల తరలింపు అంశంపై

ప్రజలు వాస్తవాలు తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీని నిలదీయాలని అన్నారు.

**అధికారంలో ఉన్న ప్రజల పక్షానే..**

కాంగ్రెస్ పార్టీకి రాజకీయాలు ఈ సమయంలో అనవసరమైనప్పటికీ ప్రజలకు వాస్తవాలు తెలపడానికి తాను పూర్తిస్థాయిలో కృషి చేస్తానని శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు. అధికారంలో తమ పార్టీ ఉన్నప్పటికీ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ సహించబోమని ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఈ ప్రాంతంలో 641 జీవో లేకుండా డంపింగ్ యార్డ్ రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. కేవలం స్వార్థ రాజకీయాలు అనైతిక వ్యవహారాలతో కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

# రామేశ్వర్ నగర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్

**అల్వాల్, జూలై 14 ప్రజా జ్యోతి** రామేశ్వర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు మచ్చ బొల్లారం మాజీ కార్పొరేటర్, రాజ్ జితేందర్ నాథ్ కాలనీని సందర్శించి నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, ఇతర మౌలిక వసతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను శ్రద్ధగా విన్న రాజ్ జితేందర్ నాథ్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసిన ఆయన, కాలనీ అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ



ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, కార్యదర్శి సుధాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కోశాధికారి అశోక్, మల్లేష్ గౌడ్, సాయిలు, రాము, జస్వంత్ రెడ్డి, సుధీర్ రెడ్డి, సంతోష్, వాసు, వెంకటేష్, నాగరాజు, బాషా, లక్ష్మణ్, రామకృష్ణ, కేసీఆర్‌తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, రమేష్, వెంకటేష్, నవీన్ తదితరులు హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మా గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు సార్ - ఆవేదన వ్యక్తం చేస్తున్న కొత్తపల్లి గ్రామస్తులు

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కొత్తపల్లి నుండి మరికల్ వరకు ఆగిపోయిన బీటి రోడ్డు పనులను ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ప్రారంభించేలా చర్యలు చేపడతాం

బి ఎల్ ఓ లు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ను వేగవంతం చేయాలి

కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 14 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని మరియు కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీలో భాగంగా కలెక్టర్ దీపక్ తివారి గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి. అక్కడున్న గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ బసప్ప తో మాట్లాడి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతమైన సన్న బియ్యంతో భోజనాన్ని అందించేలా చూడాలని విద్యార్థులకు అన్ని రకాల సహకారాలను ప్రభుత్వం అందించేలా ఏర్పాట్లు చేస్తుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు.కొత్తపల్లి గ్రామపంచాయతీ సంబంధించిన స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు మరియు ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ మరియు వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామం నుండి మరికల్ వరకు ఉన్నటువంటి కంకర రోడ్డును గత ప్రభుత్వంలో బీటీ రోడ్డు మంజూరు కావడంతో ఫారెస్ట్ అధికారుల వల్ల రోడ్డుకు కొన్ని సమస్యలు ఇబ్బందులకు ఎదురు కావడంతో ఆగిపోయిన బీటీ రోడ్డును పునరుద్ధించాలని కొత్తపల్లి పాలకవర్గం వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రం అందజేశారు.మా గ్రామానికి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామానికి సంబంధించిన పాఠశాలకు రావలసిన టీచర్లు మరియు గ్రామం నుంచి కళాశాలలకు వెళ్లాలన్న పాఠశాలలకు పోవాలన్న విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతూ.గ్రామానికి రావలసిన 108 సిబ్బంది గర్భిణీ స్త్రీలు మరియు వృద్ధుల కోసం రావాల్సిన అంబులెన్స్ రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.మంగళవారం పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కొత్తపల్లిలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల,మరికల్ గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట సాగును జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆకస్మిక పర్యటన గావించి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే విధంగా బిఎల్ఓ లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకునే క్రమంలో ఫారాలు పూరించడంలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్ఓ లపై ఉందని కలెక్టర్ బిఎల్ఓ లకు సూచించారు.ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అదేవిధంగా మందులు ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్యాధికారికి సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల విద్యా బోధనను పరిశీలించారు.విద్యార్థుల పడక గదులను,టాయిలెట్లు,మధ్యాహ్న భోజన వంటకాలను కలెక్టర్ పరిశీలించారు.నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు.మరికల్ గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించారు.ఆయిల్ ఫామ్ సాగు అధిక లాభాలు ఉంటాయని, ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు పెద్ద మొత్తంలో సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు,జెడ్పి సీఈఓ సుదీర్, డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో సోమలింగం,రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలిసిన గుజ్జుల మహేష్

**తలకొండపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజును మంగళవారం హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వారికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి పథకంలో కొనసాగాలని అకాంక్షించారు.



# శంభీపూర్‌లో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డిస్క్‌ను పరిశీలించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జూలై 14(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 296 డివిజన్ దుండిగల్ పరిధిలోని శంభీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్నస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) హెల్ప్ డిస్క్ కార్యక్రమాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్ఓలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రజలు ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సక్రమంగా నింపి సమర్పించాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు తాగునీటి సమస్య, గ్రామ చెరువు ఆక్రమణలపై స్పందించిన కొలను హన్మంత్ రెడ్డి చెరువు ప్రాంతాన్ని పరిశీలించి, ఆక్రమణలను తొలగించి చెరువును పరిరక్షించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రెండు బోర్‌వెల్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అమరం ముత్యం రెడ్డి, దుండిగల్ డివిజన్ అధ్యక్షుడు జక్కుల మల్లేష్, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, పీసరి మహేందర్ రెడ్డి, మనోజ్ రెడ్డి, సంగొళ్ల నాగేష్, క్యాసారం సత్తయ్య, సంగొళ్ల శంకర్, మనోహర్, గురువా రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అల్లాపురం గోపాల్ రావుకు అభినందనలు తెలియజేసిన పలువురు బిజెపి నాయకులు, అభిమానులు

**కూకట్ పల్లి జూలై 14 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా నియమితులైన అల్లాపురం గోపాల్ రావుకు మంగళవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. వివేకానంద నగర్ డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు సిహెచ్ వేణుగోపాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి వేణు, ఉపాధ్యక్షులు కరుణాకర్ రావు, బిజెపి సీనియర్ నాయకులు కనక చంద్రం, బీజేవైఎం నాయకులు హరీష్ యాదవ్, మల్లికార్జున్ రెడ్డి, రాహుల్ తేజ, వివేక్, రాజేందర్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ తనకు అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# తలకొండపల్లిలో ఘనంగా జననేత జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు కలిసి మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన కేక్‌ను కట్ చేసి,బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరిపారు.అనంతరం పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్న డా.మల్లు రవి సేవలను కొనియాడారు.ప్రజాసేవలో ఆయన అందిస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి,సీనియర్ నాయకుడు డేవిడ్,కాకి కృష్ణ,అవంచ నరసింహా రెడ్డి,పయ్యావుల రమేష్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ అజీమ్,రవీందర్,మాజీ ఎంపీటీసీలు రాములు,జోగు రమేష్,గోపాల్,సింగల్ విండో వైస్ చైర్మన్ ఖానాపూర్ జంగయ్య,కృష్ణయ్య,రాజేందర్,పుట్ట పాండు,పోతుగంటి గణేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ,తిరుపతయ్య,పోతుగంటి సురేష్,కిరణ్,బైండ్ల శేఖర్,పోతుగంటి జంగయ్య,పోతుగంటి కృష్ణ,కుమ్మరి అంజయ్య,పోతుగంటి యాదగిరి,మైసయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యానికి నిజమైన పునాది ఓటు హక్కు

ఓబిసి విభాగం టిపిసిసి స్టేట్ కోఆర్డినేటర్ సుధాకర్



**యాచారం, జులై 14 (ప్రజాజ్యోతి):** ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు ఓటు హక్కు అని ఓబిసి విభాగం టిపిసిసి స్టేట్ కోఆర్డినేటర్ వరికుప్పల సుధాకర్ చెప్పారు. మంగళవారం మల్కీజుగుడలో సుధాకర్.. బిఎల్వోలతో కలిసి ఓటర్ల సర్ ఫారాలను పరిశీలించి తదుపరి ధ్రువీకరణ, ఆన్లైన్ నమోదు ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు నిజమైన పునాది అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించదన్నారు. ఓటు హక్కును ధ్రువీకరించడం కోసమే సర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం అన్నారు. నిర్దేశించిన గడువు సమీపిస్తుండడంతో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సర్ ఫారాలు బిఎల్ఓ లకు అందజేసి ఓటు హక్కును కాపాడుకోవాలన్నారు.

# భారీ వృక్షం తొలగింపుతో మైత్రివనం కాలనీవాసులకు ఊరట

వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, జులై 14 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 262వ డివిజన్ పరిధిలోని మైత్రివనం కాలనీలో భారీ వృక్షం విరిగి పడడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో కాలనీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఈ విషయాన్ని మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు.సమాచారం అందుకున్న వెంటనే మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ప్రైవేటు సిబ్బంది సహాయంతో రోడ్డుపై పడిన భారీ వృక్షాన్ని తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. దీంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఇదే విధంగా ప్రజలకు అండగా నిలుస్తున్న ఆయన సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చందు యాదవ్, రాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్‌రెడ్డి నగర్ కోఆర్డినేటర్‌గా కంది ఆగిరెడ్డి నియామకం




AL-MALKAJGIRI DISTRICT CONGRESS COMMITTEE

Vajresh Yadav

ORDER

Warm regards,

Yours Sincerely,

(Thotakura Vajresh Yadav).

**ఉప్పల్,జూలై14,(ప్రజాజ్యోతి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లకు కో–ఆర్డినేటర్లను నియమిస్తూ మంగళవారం ఆ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి గారి సూచనల మేరకు వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్ కోఆర్డినేటర్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ కంది అగిరెడ్డి గారు నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కంది ఆగిరెడ్డి గారి అనుభవం ఎంతగానో ఉపకరిస్తుందని భావిస్తున్నారు.

కంది ఆగిరెడ్డి రాజకీయ నేపథ్యమిదే

కంది ఆగిరెడ్డి గారు దాదాపు యాభై ఏళ్ల సుదీర్ఘ కాలం నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. 1988--1993 మరియు 2000--2005 మధ్య కాలంలో రెండు పర్యాయాలు ఉప్పల్ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా పనిచేశారు. 2009--2015 మధ్య కాలంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్‌గా, గడ్డిఅన్నారం మార్కెట్ వైస్ చైర్మన్‌గా సేవలందించారు. వివిధ హోదాల్లో పనిచేస్తూ ఉప్పల్ నియోజకవర్గంలో కీలక నేతగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్ కోఆర్డినేటర్‌గా నియమితులవ్వడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వర్షపు నీటి సంరక్షణే భవిష్యత్‌కు భరోసా..

జెడ్పీహెచ్ఎస్ నెం.1లో అవగాహన కార్యక్రమం

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన మున్సిపల్ కమిషనర్ మల్లేష్




**పరిగి, జూలై 14 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ నెం.1 పాఠశాలలో మంగళవారం వర్షపు నీటి సంరక్షణ (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్)పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో పడే ప్రతి వర్షపు నీటి చుక్కను సంరక్షించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు నీటి మట్టాలను పునరుద్ధరించేందుకు ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. రాబోయే తరాలకు సుస్థిర నీటి వనరులు అందుబాటులో ఉండాలంటే వర్షపు నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాలనీవాసులతో కలిసి వర్షపు నీటి సంరక్షణపై సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ అవగాహన కల్పించి నీటి పొదుపు రాయబారులుగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తోపాటు స్థానికులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




**తలకొండపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల ప్రెస్ మీట్ లో కాళేశ్వరం ప్రాజెక్టుల్లో బిఆర్ఎస్ నాయకులు పార్టీ అధినేత కేసిఆర్,కేటీఆర్,హరీష్ రావు మరియు పార్టీ నాయకుల రక్తంతో కాళేశ్వరం ప్రాజెక్టు నింపాలని చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థులు,రైతులను ఉద్దేశించి హింసను,ఆత్మహత్యలను ప్రేరేపించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్లో తలకొండపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో సీఐ జానకిరామ్ రెడ్డికి మంగళవారం ఫిర్యాదు చేశారు.రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పిర్యాదులు ఇస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ.....ఈ నెల 11న హైదరాబాద్లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కరవు పరిస్థితులపై అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థులు, రైతులను లక్ష్యంగా చేసుకుని హింసను ప్రేరేపించేలా ఉన్నాయని ఆరోపించారు.ముఖ్యమంత్రి స్థాయిలో హింసను ప్రేరేపించే మాటలు మాట్లాడడం పట్ల విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చుక్కాపూర్ సర్పంచ్ వీరేష్ లింగం,జంగారెడ్డి పల్లి సర్పంచ్ దాసరి మల్లేష్,తలకొండపల్లి ఉపసర్పంచ్ కోటేశ్వర్,మాజీ సర్పంచ్ జ్యోతయ్య,బిఆర్ఎస్ నాయకులు సొల్లు సుధాకర్,బాలస్వామి,శ్రీశైలం యాదవ్,కొర్ర కృష్ణ నాయక్,ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు ఉన్నారు.

# సర్ ఫారాలు సమర్పించడంలో జాప్యం వద్దు

సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్

ఓటర్లంతా ఒకే చోట ఓటు నమోదయ్యేలా చూడాలి



**యాచారం, జులై 14 (ప్రజాజ్యోతి):** వారాల సమర్పించడంలో జాప్యం చేయకుండా అన్ని విధాలుగా పూర్తి చేసిన సర్ గణన ఫారాలను ఓటర్లంతా త్వరగా సమర్పించాలని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ చెప్పారు. మంగళవారం తాడిపర్తిలో సర్ ప్రక్రియలో భాగంగా సర్పంచ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఓటర్లకు సర్ ఫారాలపై పలు సూచనలు చేశారు. సర్ ఫారాలు నింపడంలోనూ సమర్పించడంలోనూ అందుబాటులో లేని తమ బంధువులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని చెప్పారు. ప్రధానంగా వివిధ ప్రాంతాల్లో తమ ఓటు నమోదు కాకుండా ఒకే చోట నమోదయ్యేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ముందే నిర్దేశించిన విధంగా డబుల్ ఓట్ల నమోదు తో పాటు మరణించిన వారి ఓట్లు అధికారులు తొలగించనున్నారని చెప్పారు. ఓటర్లంతా తమకిచ్చిన ఫారాలు నింపి బిఎల్ఓ లకు అందజేయాలన్నారు. అందజేసిన వివరాలన్నీ ఆన్లైన్లో పొందుపరచనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో చామకూరను తొక్కేస్తామన్న "నక్క"

- మల్లారెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే గుండు గీయించుకుంటా
- మల్లారెడ్డి ఫక్తు వ్యాపారవాది
- కాంగ్రెస్ నేత న్నక్క ప్రభాకర్ గౌడ్



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని తుక్కుతుక్కుగా ఓడగొడతామని, ఒకవేళ ఆయన గెలిస్తే గుండు గీయించుకుంటానని మేడ్చల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ సవాల్ విసిరారు వ్యక్తం. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గుండ్ల పోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి విషయంలో అసంతృప్తితో ఉన్న నేతలతో నక్క ప్రభాకర్ గౌడ్ చర్చలు జరిపి బుజ్జగించారు. పార్టీలో సీనియర్లుగా ఉన్న నరేందర్, సాయి పేట శ్రీనివాస్ యాదవ్ల కష్టానికి తగ్గ పదవులను పార్టీ తప్పకుండా గుర్తించి అందజేస్తుందని నక్క ప్రభాకర్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం మరింత కష్టపడి పని చేస్తామని చెప్పారు.. 'మేడ్చల్ నియోజకవర్గాన్ని మల్లారెడ్డి ఎమ్మెల్యేగా నాశనం చేశాడు. మల్లారెడ్డి పని అయిపోయింది. అందుకే వేరే పార్టీల వైపు చూస్తుండు' అంటూ విమర్శించారు. మల్లారెడ్డి ఏ పార్టీలో చేరిన నాలుగు సీట్లలో పోటీ చేసేందుకు అవకాశం ఇస్తేనే ఆ పార్టీలో పనిచేస్తానని డిమాండ్లు పెడుతున్నాడని నక్క ప్రభాకర్ గౌడ్ ఆరోపించారు. ఒకవేళ మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుదామని చూస్తే ఆయనను చేరకుండా అడ్డుకుంటామని, ఒకవేళ ఆయన చెరితే తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతచారి బలిదానం చేసుకున్నట్లు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులమందరం బలిదానం చేసుకుంటామని చెప్పారు. మల్లారెడ్డి, అతని కోడలు ఎక్కడ పోటీ చేసిన వారిని తుక్కుతుక్కుగా ఓడ కొట్టి బుద్ధి చెబుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కోవర్టుల సంగతి తేల్చి చెబుతామని, కోవర్టులుగా తేలిన వారిని పార్టీ నుండి బహిష్కరించేలా స్థానంతో చర్చలు జరిపి చర్యలు తీసుకుంటామని నక్క ప్రభాకర్ గౌడ్ స్పష్టం చేశారు.

# తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా ఆత్మ గౌరవ ట్రస్ట్ కొత్త బాధ్యతలు

- చైర్మన్‌గా కానుగుల దశరథం
- వైస్ చైర్మన్‌గా మహేశ్వరి సాయి ఎంపిక



**తలకొండపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి)** తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ నాయి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా ఆత్మ గౌరవ ట్రస్ట్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.కమిటీ చైర్మన్‌గా కానుగుల దశరథం,వైస్ చైర్మన్‌గా మహేశ్వరి సాయిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే సభ్యులుగా విజయ్ సాయి,సుదర్శన్,ప్రేమ దాస్,రామకృష్ణ,శ్రీను, రమేష్,అనసూయ, మహేశ్వరి, రాములు లను నియమించారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్,సభ్యులను రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ నాయి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు నాయీ బ్రాహ్మణుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ, సంఘం బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సంఘ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు..

# నమ్మలేని స్థితి.. పల్లె దవఖాన దుస్థితి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య

పల్లె దవఖానలో సిపిఎం నాయకులు వసతుల పరిశీలన

దవఖానలో వసతులు లేవనే వైద్యుల బదిలీలు

కన్నెత్తి చూడని ఆరోగ్య శాఖ మంత్రి డిఎంహెచ్వో

మొద్దు నిద్ర వీడి దవఖానను వెంటనే సందర్శించాలి



**యాచారం, జులై 14 (ప్రజాజ్యోతి):** గ్రామీణుల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పల్లె దవఖానాలతో మెరుగైన వైద్య సేవలు లేకపోగా దవాఖానాలు అందుబాటులోకి తెచ్చామని చెప్పుకోవడానికే తప్ప మరొకటి లేదని ఇందుకు ఉదాహరణ కురుమిద్ద పల్లె దవఖానే అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య చెప్పారు. మంగళవారం కురుమిద్దలోని పల్లె దవఖానాలో అందుబాటులో లేని వైద్య సేవల్ని సిపిఎం నాయకులు పరిశీలించారు. దవఖానలో అరకొర వసతుల వల్లే ఇక్కడ పనిచేసే వైద్యులు బదిలీపై వెళ్లారని చెప్పారు. వైద్యులు లేకపోగా పైపెచ్చు ఐదు రోజులు ఆశా వర్కర్లు, రెండు రోజులు ఏఎన్ఎంలు దర్శించి రోగులకు తమకు మాత్రమే తెలిసిన వైద్యసేవల్ని అందిస్తారని చెప్పారు. గదులు శిథిలావస్థకు చేరుకొని చుట్టూ కంపచెట్లు దట్టంగా పెరిగి పాములకు, తేళ్లకు ఆవాసమైందని దవాఖాన పరిసరాలు చెత్తాచెదారం వ్యర్థాలతో దర్శనమిస్తున్నాయని విమర్శించారు. అరకొర సౌకర్యాలతో నమ్మలేని స్థితిలో పల్లె దవఖాన దుస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యశాఖ, డిఎంహెచ్ఓ కళ్ళు తెరిచి దవకానను సందర్శించాలని డిమాండ్ చేశారు. వెంటనే వైద్యాధికారులు పల్లె దవఖాన బాట పట్టాలని లేని క్రమంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ లో విభేదాలకు తెర..

రాజీనామా వెనక్కి తీసుకొని పార్టీలోనే పనిచేస్తామని వెల్లడి



**మేడ్చల్,జులై 14( ప్రజాజ్యోతి):** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీలో గత కొద్దిరోజులుగా కొనసాగుతున్న అంతర్గత విభేదాలు ఎట్టకేలకు సద్దుమణిగాయి. డివిజన్ అధ్యక్ష పదవి వివాదంతో అసంతృప్తికి గురై పార్టీకి రాజీనామా చేసిన స్థానిక నేతలు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని నిర్ణయించారు. ఈ వివాదానికి ముగింపు పలికేందుకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని అసంతృప్తి నేతలతో చర్చలు జరిపారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునివ్వడంతో నేతలు సానుకూలంగా స్పందించారు. గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బండారి నరేందర్ ముదిరాజ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో విభేదాలకు అధికారికంగా తెరపడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వ్యక్తిగత అసంతృప్తులను పక్కనబెట్టి పార్టీ బలోపేతమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గుండ్లపోచంపల్లి 299 డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని కార్యకర్తలు తెలిపారు. అలాగే, పార్టీలో ఉంటూ తప్పుడు ప్రచారం చేయడం, ఇతర పార్టీలకు వత్తాసు పలకడం లేదా గ్రూపు రాజకీయాలకు పాల్పడడం సహించబోమని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్ అధ్యక్షుడు రాజేష్, ఫిర్జాగూడా డివిజన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మాజీ మండల అధ్యక్షులు వరద రెడ్డి, కృష్ణ యాదవ్, పానుగంటి మహేష్, కుండ భానుచందర్, తాటికాయల కోమలతతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెయిర్‌గెయిన్‌ను పరిచయం చేసిన డాక్టర్ బాత్రాస్



**సోమాజిగూడ,జులై14(ప్రజాజ్యోతి) :** పునరుత్పత్తి వైద్యంలో ఒక కొత్త మైలురాయిని చేరుకుంటూ, డాక్టర్ బాత్రాస్ హెల్త్‌కేర్ హెయిర్‌గెయిన్‌ను ప్రారంభించినట్లు ప్రతినిధులు ప్రకటించారు. ఇది 50 బిలియన్ ఎక్సోసోమ్‌ల శక్తితో పనిచేసే భారతదేశపు మొట్టమొదటి అధునాతన జుట్టు పునరుత్పత్తి చికిత్స గా పేర్కొన్నారు. శస్త్రచికిత్స రహిత జుట్టు పునరుద్ధరణ పరిష్కారం కోసం చూస్తున్న రోగులకు, ప్రపంచంలోనే అత్యంత ఆశాజనకమైన పునరుత్పత్తి సాంకేతికతలలో ఒకదానిని ఇది అందిస్తోందన్నారు.

వంశపారంపర్యంగా వచ్చే జుట్టు రాలడం (పురుష మరియు స్త్రీలలో కనిపించే బట్టతల), ప్రసవానంతర జుట్టు రాలడం, రుతువిరతి తర్వాత జుట్టు పలచబడటం, ఒత్తిడి వల్ల జుట్టు రాలడం మరియు ప్రారంభ దశలో జుట్టు పలచబడటం వంటి వివిధ దశలు మరియు కారణాలతో జుట్టు రాలడాన్ని ఎదుర్కొంటున్న పురుషులు మరియు మహిళల కోసం హెయిర్‌గెయిన్‌ను అభివృద్ధి చేశారన్నారు. ఈ ప్రారంభోత్సవంపై డాక్టర్ బాత్రాస్ హెల్త్‌కేర్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, మరియు ట్రైకలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ (యూకే) మొదటి భారతీయ అధ్యక్షులు డాక్టర్ అక్షయ్ బాత్రా మాట్లాడుతూ జుట్టు పునరుద్ధరణ ఒక సరికొత్త శకంలోకి ప్రవేశిస్తోంది. నేటి వినియోగదారులు శాస్త్రాధారితమైన, అతి తక్కువ శస్త్రచికిత్స అవసరమయ్యే మరియు శరీరం యొక్క సొంత పునరుత్పత్తి యంత్రాంగాలతో కలిసి పనిచేయడం ద్వారా అర్థవంతమైన జుట్టు పెరుగుదలను అందించగల పరిష్కారాల కోసం చూస్తున్నారన్నారు. ఎక్సోసోమ్ థెరపీ పునరుత్పత్తి వైద్యంలో అత్యంత ఉత్తేజకరమైన పురోగతులలో ఒకటిగా నిలుస్తుందన్నారు, ఎందుకంటే ఇది నిద్రాణంగా ఉన్న కేశ కుదుళ్లను మేల్కొల్పడానికి మరియు సహజ జుట్టు పెరుగుదలకు మద్దతు ఇవ్వడానికి సహాయపడే శక్తివంతమైన జీవసంబంధ సంకేతాలను అందిస్తుందన్నారు."

# కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు సిగ్గుపడుతున్నా..!

కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి హెచ్చరిక

పనికిమాలిన అధికారులను సలహాదారులుగా పెట్టుకున్నావ్

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి మా నెత్తిన చెత్త పోస్తున్నావ్

ఎమ్మెల్యే శంకరన్నను గెలిపిస్తేనే నువ్వు సీఎం సీట్లో కూర్చున్నావ్

పుండు ఒక దగ్గర ఉంటే మందు మరో దగ్గర వేయం

కొడితే దెబ్బ సరిగ్గా కొట్టాలి చస్తే సరిగ్గా చావాలి

ఏసీ రూముల్లో కూర్చుని నీకు చిత్తశుద్ధి ఉంటే జీవో రద్దుచేయ్

ఫ్యూచర్ సిటీ పక్కన 20 వేల ఎకరాల అటవీ భూమిలో డంపింగ్ యార్డ్ పెట్టుకో

షాద్ నగర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డికి సొంత పార్టీలోనే ఎదురుదెబ్బ

షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కొంప ముంచనున్న సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్






**కొత్తూర్ జులై 14 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి చెత్త తెచ్చి మా నెత్తిన పోస్తున్నావ్.. ఏం పాపం చేశామని మమ్మల్ని ఈ స్థితికి దిగజార్చుతున్నావు..
మేము కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తేనే శంకరన్న ఎమ్మెల్యే అయ్యిండు.. ఆయన ఎమ్మెల్యే అయితేనే నువ్వు సీఎం సీటులో కూర్చున్నావు..

641 జీవో రద్దు చేయకపోతే

ముఖ్యమంత్రి అని కూడా చూడకుండా నీ ఇంటి ముందు రెండు లక్షల మందితో ధర్నా చేస్తాం అంటూ సాక్షాత్తు రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికే వార్నింగ్ ఇచ్చారు. ఇదేంటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాడు అనుకుంటున్నారా..? అవును ఇది అక్షరాల నిజం. షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా 641 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న జరిగిన అఖిలపక్షాల ఆందోళనలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్ధాపూర్ నుండి షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయానికి ఆందోళన బాట పట్టిన సందర్భంగా కాంగ్రెస్ నేత ఎల్లారం శేఖర్ రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని ఆత్మ రక్షణలో పడేశాయి. శేఖర్ రెడ్డి ఏమన్నారంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏసీ గదుల్లో కూర్చుని పనికిమాలిన అధికారులను సలహాదారులుగా నియమించుకొని ఏం చేయాలో అర్థం కాక చెత్త తెచ్చి మా పచ్చని గ్రామాల మీద పోస్తున్నాడని శేఖర్ రెడ్డి ఆక్రోశం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి తను పార్టీలో ఉన్నందుకు సిగ్గుపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. పుండు ఒకచోట ఉంటే మందు మరోచోట పెట్టబోమని సీఎం రేవంత్ రెడ్డి ఇంటిముందు రెండు లక్షల మందితో ధర్నా చేస్తానని స్వయంగా ప్రకటించడం గమనార్హం. కుడితే దెబ్బ సరిగ్గా కొట్టాలి చస్తే సరిగ్గా చావాలి అంటూ హాట్ కామెంట్స్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే 641 జీవో రద్దు చేయాలని సవాల్ విసిరారు. ఎంతో అపురూపంగా ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి దాని పక్కన 20వేల ఎకరాల అటవీ భూమి ఉందని దాన్ని డంపింగ్ యార్డ్ గా పెట్టుకుంటారు ఇంకేం చేసుకుంటారు చేసుకోవాలని సూచించారు. పచ్చని పంటలు పండే తమ ప్రాంతంలో ఎన్నో పల్లెలు తాండాలు పచ్చగా జీవిస్తున్నాయని ఇప్పుడు డంపింగ్ యార్డ్ పెట్టి మా జీవితాలు నాశనం చేయొద్దని విన్నవించారు. అవసరమైతే ఎమ్మెల్యే శంకరన్న ఇంటికి వెళ్లి ఆయన మద్దతు కూడా తీసుకొని డంపింగ్ యార్డ్ రద్దు జరిగేలా తాము కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో మంచి పనులు చేస్తున్న ఎమ్మెల్యే శంకరన్నకు ఈ డంపింగ్ యార్డ్ వల్ల చెడ్డ పేరు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**పనికిమాలిన సర్వేలు పట్టించుకోకండి**

ఎవరో ఇచ్చే పనికిమాలిన సర్వేలు పట్టించుకోవద్దని వాస్తవాలు తమ గ్రామాల్లోకి వచ్చి చూడాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తాను మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో చిత్తశుద్ధిగా పనిచేశానని ఎన్నికల నాటినుండి తాను కాంగ్రెస్ పార్టీకి పనిచేశానని సిద్ధాపురం గ్రామం మెజార్టీ చూసుకో మీకు తెలుస్తుందని అన్నారు. ఓట్లు వేసిన పాపానికి మమ్మల్ని నాశనం చేయొద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండాలంటే సిగ్గనిపిస్తుందని అన్నారు. జీవో రద్దు కోసం తను చావనైనా చస్తానని దీనిని ముందుకు సాగనివ్వబోనని అన్నారు. తెలంగాణ సాధించుకోవడానికి ఎలాగైతే పోరాడాము ఇప్పుడు కూడా అలాగే పోరాడడానికి వెనకాడబోమని అన్నారు. మోసాలు చేయడం మాకు రాదని కష్టపడి పని చేసుకుని బతుకుతామని మా బతుకులు ఆగం చేయొద్దని ఎల్లారం శేఖర్ రెడ్డి ఆందోళన సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డిని ప్రాధేయపడ్డారు. పార్టీ అధిష్టానం కూడా మంచితనంగా ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని జరిగే నష్టాన్ని నివారించుకోవాలని సూచించారు. ఒక నెల రోజులుగా మా ప్రాంతంలో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా కుక్కల్లా తిరుగుతున్నామని దొంగల్లా ప్రజలకు మొహం చూపించలేక ఇంట్లో కూర్చుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తాము నిజాయితీగా పని చేస్తున్నామని ఒక వంద రూపాయలు కూడా లంచం తీసుకోలేదంటూ శేఖర్ రెడ్డి తన ఆక్రందన వ్యక్తం చేశారు.
స్వయంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శేఖర్ రెడ్డి సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్టానం ఇలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. రేవంత్ రెడ్డికి ఆందోళన సాక్షిగా వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం కూడా ఇలా స్పందిస్తుందో చూడాలి.

# అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

మెట్ట పంట పొలాలకు ఎకరాకు 8 వేయిలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి

జాయింట్ కలెక్టర్ వెంకటాచారి కి మెమోరండం

కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతు సంఘం ధర్నా

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ




కొడంగల్ జూలై 14 ప్రజా జ్యోతి న్యూస్
వికారాబాద్ జిల్లాలోని అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్యపద్మ డిమాండ్ చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ కు మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ మాట్లాడుతూ ఎల్ ని నో ప్రాబ్లం వల్ల తక్కువ వర్షపాతం నమోదయిందని అన్నారు. వరికి ప్రత్యన్మయ్య మెట్ట పంటలను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకంగా ఎకరాకు 8000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశించినంతగా వానలు పడడం లేదని ఈ సంవత్సరం సేద్యం ఎలా ఉంటుందని భయాందోళనతో రైతులు విత్తనాలు నాటారన్నారు. దాదాపు 30 శాతం విత్తనాలు మొలకత్తలేదని, నకిలీ విత్తనాల బెడద వల్ల కొన్ని జిల్లాలలో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. మిట్ట పంటలకు అవసరమయ్యే విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వరి పండిన పొలాలకు మిట్ట పంటలకు మళ్లించాలంటే అవసరమైన భూసారాన్ని పెంచడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, మంచి దిగుబడి ఉండదని, పంటలకు మద్దతు ధరలు అమలవుతాయా లేదా అన్న సందేహంతో రైతులు ఆందోళన పడుతున్నారన్నారు. రైతులకు దయ్యాన్ని ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మిట్ట పంటలన్నిటికీ మద్దతు ధరలను గ్యారెంటీగా అమలు కావడానికి మార్కెట్ శక్తులను నియంత్రించాలని, అవసరమైన మార్కెట్ జోక్యం నిధులను కేటాయించి మద్దతు ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ధైర్యంగా భవిష్యత్తులో కూడా పంటల మార్పిడి విధానాన్ని అమలు చేయడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రైతు అనుకూల చర్యలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు విజయలక్ష్మి పండిత్ , మాజీ విద్యార్థి నాయకుడు పీర్ ముహమ్మద్ , అనంతయ్య విమలమ్మ, సావిత్రమ్మ, బాబు తదితరులు

# పేదల బంగారాన్ని తాకట్టు నుండి విడిపించిన పాపమేనా!

-అత్యవసరానికి కుదువ పెట్టిన బంగారం

-వేలంపాటలో పోగొట్టుకున్న వారేందరో!

-వడ్డీ భారం తక్కువున్న బ్యాంకులో తాకట్టు పెట్టడం కోసమే

-ఇతరులను ఆశ్రయిస్తున్నాం

**తాండూరు జులై 14 ప్రజా జ్యోతి :-** ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టుపెట్టిన పేదల బంగారాన్ని తాకట్టు నుండి విడిపించిన కూడ పాపమేనా! అంటు కొందరు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నం పెట్టిన వాడికి కన్నం పెట్టినట్లు మా వద్ద ఉన్న కొద్దిపాటి బంగారాన్ని పోగొట్టుకోకుండా అధిక వడ్డీ నుండి విడిపించెందుకు సహాయం చేసే వారి పైన నిందలు ఎందుకో అంటూ ప్రశ్నిస్తున్నారు. అత్యవసరానికి కుదువ పెట్టిన బంగారం వడ్డీ భారం ఎక్కువ కావడం డబ్బులు సకాలంలో చెల్లించలేక మా బంగారం వేలంపాటలో పోగొట్టుకున్నామని కొందరు గ్రామీణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మా బంగారాన్ని విడిపించడం కోసం ముందుకు వచ్చిన వ్యక్తులనే కావాలని బదనాం చేసే దిశగా కొందరు కుట్ర చేస్తున్నారని చెప్తున్నారు.
ఉన్న కాస్త బంగారం ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టి తాకట్టు నుండి విడిపించలేని పరిస్థితిలో వేలంపాటలో పోగొట్టుకున్న వారేందరో ఉన్నారనేది స్పష్టంగా తెలుస్తుంది.
కొందరు వ్యక్తుల సహాయంతో అధిక వడ్డీ భారం ఉన్న కంపెనీల( ఫైనాన్షియర్ల ) నుండి విడిపించి వడ్డీ భారం తక్కువున్న గుర్తింపు పొందిన బ్యాంకులో తాకట్టు పెట్టడం కోసమే ఇతరులను ( నమ్మకస్తులను)ఆశ్రయిస్తున్నామన్నారు. ఎవరు కూడా డబ్బులను అధికంగా ఆశించి డిమాండ్ చేసిన దాఖలాలు లేవన్నారు. వడ్డీ భారం తగ్గించుకోవడానికి ఇతరులను ఆశ్రయించడం కూడా తప్పేనా అంటూ



ప్రశ్నిస్తున్నారు. ఇది ముమ్మాటికి ప్రైవేట్ (కంపెనీల) ఫైనాన్షియర్ల కుట్రలో భాగమేనని పలువురు బంగారం ప్రియులు( ప్రజలు ) ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావాలని సహాయం చేసే వారిని సహాయం చేయకుండా అడ్డుపడే కుట్రలు చేస్తున్నారన్నారు. ఎంతోమంది బంగారాన్ని కోల్పోయిన ప్రజలకు అండగా ఉన్న కొందరిపై కుట్ర చేస్తూ కావాలనే టార్గెట్ చేస్తూ బదనాం చేసే కుట్రలు చేస్తున్నారని చెప్తున్నారు.

## నిరుపేదల సొంతింటి కల నేరవేరుస్తున్న ఉప్పల ట్రస్ట్



**తలకొండపల్లి,జూలై 14 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్మిస్తున్న పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పల ముంతల రవి ఇంటి ఫినిషింగ్ కోసం తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంటును మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,జంగారెడ్డి పల్లి సర్పంచ్ మల్లేష్,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్,వార్డు సభ్యులు వెంకటేష్,సీనియర్ నాయకులు రవి,దశరథం,నరసింహ,విటల్,మధు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మీ ఓటు మీ బాధ్యత ఎస్ఐఆర్ నమోదు పూర్తి చేయండి

ప్రతి అర్హ ఓటరు ఎస్ఐఆర్‌లో నమోదు చేసుకోవాలి: కౌన్సిలర్ చదువు శ్రీలత రాము చందర్ ముదిరాజ్

చిలుకూరు వార్డు ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి



**మొయినాబాద్, జూలై 14 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు 1వ వార్డు ప్రజలందరూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ చదువు శ్రీలత రాము చందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని అన్నారు. ఓటరు జాబితాలో పేరు లేని వారు, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత, అలాగే వివరాల్లో మార్పులు చేసుకోవాల్సిన వారు ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు అందించే దరఖాస్తు ఫారాలను పూర్తిగా నింపి, అవసరమైన ధ్రువపత్రాలతో సమర్పించాలని కోరారు. ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అందువల్ల చిలుకూరు 1వ వార్డు ప్రజలందరూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి బాధ్యతాయుత పౌరులుగా తమ వంతు సహకారం అందించాలని కౌన్సిలర్ చదువు శ్రీలత రాము చందర్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## తాండూరు జిల్లా ఆసుపత్రి తరలింపును అడ్డుకుంటాం

-మాజీ మంత్రి మౌనమెందుకు!

-బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ గౌడ్



**తాండూరు జులై 14 ప్రజా జ్యోతి :-** తాండూరు నియోజకవర్గ ప్రజలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే ఎంతోమంది ప్రజలకు సేవలు అందిస్తున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తాండూరు నుంచి తరలించే కుట్రను వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకుడు సంతోష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఎట్టి పరిస్థితుల్లోనూ మరో ప్రాంతానికి తరలించనివ్వమని బీఆర్ఎస్ నాయకులు సంతోష్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల హక్కులను కాపాడేందుకు అవసరమైతే ఉద్యమాలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. తాండూరు ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసే ఏ నిర్ణయాన్నీ తీసుకున్న సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వ పాలకులు వెంటనే స్పందించి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సేవలను ఎప్పటి మాదిరిగానే సేవలు అందించే లాగున చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాండూరు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసమే 1999లో జిల్లా ఆసుపత్రిని ప్రారంభించిన విషయాన్ని మాజీ మంత్రి మర్చిపోయినట్లు ఉన్నారని గుర్తు చేశారు. జిల్లా ఆసుపత్రి తరలింపు విషయంలో మౌనం వీడి ప్రజల పక్షాన పోరాడాలని గుర్తు చేశారు. తాండూర్ ప్రజలకు వైద్య సేవలు అందకుండా చేస్తున్న కుట్రలను తిప్పికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్లర్లు ఇర్షాద్, అనిల్, యోగానంద్ లతో పాటు బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్, అజాజ్, రుద్రు పాటిల్, అనంత్ రెడ్డి,సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఆర్.ఎం.పీ డాక్టర్లకు అండగా ఉంటాం - పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్

ఆర్.ఎం.పీ యూనియన్ 10వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పరిగి, జూలై 14 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో వికారాబాద్ జిల్లా ఆర్.ఎం.పీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ వార్షికోత్సవ మహాసభకు ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.పీ యూనియన్ జిల్లా నాయకులు, వైద్యులు ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్.ఎం.పీ వైద్యుల సేవలు అభినందనీయమని అన్నారు. ఆర్.ఎం.పీ డాక్టర్లకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా సాధ్యమైన సహాయ సహకారాన్ని అందించేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పీ యూనియన్ నాయకులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపిక

## సైన్స్ ఫేర్ గైడ్ టీచర్ జి.రవికుమార్ దాతల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థి సాయి అర్చన



**చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 14 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి విద్యార్థి సాయి అర్చన హర్యానా కల్చరల్ టూర్ కి ఎంపిక. ఎమర్జింగ్ టెక్నాలజీ అనే తీమ్ విభాగంలో" విండ్ అండ్ సోలార్ బేసిడ్ ప్యాడి హార్వెస్టర్ అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక కావడంతో తెలంగాణ రాష్ట్ర ఎస్సీఈఆర్టీ నుండి విద్యార్థి బి సాయి అర్చన మరియు గైడ్ టీచర్ జి రవికుమార్ లు "హర్యా నా కల్చరల్ టూర్కు" ఎంపిక కావడం జరిగింది. ఈ కల్చరల్ టూర్ లో భాగంగా ఆరు రోజులపాటు హర్యానా, ఢిల్లీ ,హిమాచల్ ప్రదేశ్ సిమ్లా వంటి ప్రదేశాలను చూపించడం తో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన విషయాల గురించిన ప్రదేశాలు సందర్శించడం జరుగుతుంది.ఈరోజు కొత్తపల్లి గ్రామస్తులు తమ విద్యార్థి సాధించిన ఘనతను మరియు ఇంతటి పేరు ప్రఖ్యాతులు రావడానికి కారణం అయినటువంటి ఉపాధ్యాయుడు రవికుమార్ ను అభినందించడం జరిగింది.అయితే ఈ ప్రాజెక్టుకు గాను గైడ్ టీచర్ రవికుమార్ దాదాపు తన సొంత డబ్బులు 25 వేల రూపాయల (ప్రాజెక్టు ఖర్చు మరియు రవాణా ఖర్చులు మొత్తం కలిపి) ఇంత వరకు వెచ్చించడం జరిగింది.పాఠశాల నుండి కూడా ఎలాంటి సహాయం అందకపోవడంతో భవిష్యత్తులో జరగబోయే నేషనల్స్ కి ప్రాజెక్టును తీసుకెళ్లాలంటే దాతలు ఎవరైనా ముందుకు రావాలని ఎదురు చూస్తున్నారు.

# మున్నూరు కాపులు ఏకం కావలి

## -మున్నూరు కాపుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్



తాండూరు జులై 14 ప్రజా జ్యోతి :- నేటి సమాజములో బహుజన రాజ్యాధికారం కోసం మున్నూరు కాపులు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వికారాబాద్ జిల్లా మున్నూరు కాపుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ సూచించారు. మంగళవారం రోజు పట్టణంలోని తులసి గార్డెన్ లో ఏర్పాటుచేసిన మున్నూరు కాపుల సమీక్ష సమావేశం స్థానిక మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ళ బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్నూ రు కాపుల సంఘం రాష్ట్ర అధ్యక్షు డు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ మాట్లాడుతూ. సమా జంలో అన్ని కులాలను కలుపుకొని రాజ్యాధి కారం కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచిం చారు. అట్టడుగు వర్గాలకు చెందిన బలహీన వర్గాల కు న్యాయం జర గాలంటే రాజాధికారం ఒకటే మార్గం అన్నారు.ఈ సమావే శంలో ము న్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు,తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సిములు, ఆవుల రామా రావు పటేల్,రాష్ట్ర కార్యదర్శి బెజ్జ శ్రీధర్ పటేల్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నింగాల శంకర్ పటేల్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి బురకని నాగేష్ పటేల్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అరిగే అనంత ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు మున్నూరు బుచప్ప పటేల్, రాష్ట్ర యూవత ఉపాధ్యక్షులు తాండ్ర నరేష్ పటేల్,కోట్ల నరేందర్ పటేల్, వెంకటరాం రెడ్డి పటేల్, రాములు పటేల్, మున్నూరు కిరణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.







## పరుగులు పెడుతున్న బుల్లెట్ ట్రైన్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. దీనిలో భాగంగానే ఫ్యూచర్ సిటీ సహా బుల్లెట్ ట్రైన్, మెట్రో వ్యవస్థలను కీలకంగా తీసుకుంది. మెట్రో ను సైతం ప్రభుత్వమే కొనుగోలు చేసింది. దీనిని విస్తరించే ప్రతిపాదనను కూడా సర్కారు సిద్ధం చేసింది. ఇక, ఫ్యూచర్ సిటీని 14 వేల ఎకరాలకు పరిమితం చేయాలని అనుకున్నా.. ఇప్పుడు దాదాపు మరో 14 వేల ఎకరాలకు విస్తరించనుంది. మరోవైపు బుల్లెట్ రైల్ కారిడార్ ప్రతిపాదనలు కూడా రెడీ అవుతున్నాయి. ఇవన్నీ.. చెప్పుకొనేందుకు బాగానే ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఏమేరకు సాకారం అవుతాయన్నది ప్రశ్నగా మారింది. దీనికి కారణం.. భూముల సమస్యే. అటు ఫ్యూచర్ సిటీ కోసం భూ సేకరణ (2013 నాటి చట్టం) చేపట్టాలని నిర్ణయించారు. కానీ, దీనికి అనుకున్న విధంగా ప్రజల నుంచి రెస్పాన్స్ రాలేదు. పైగా.. రాజకీయ జోక్యం పెరిగిందన్న టాక్ కూడా వినిపిస్తోంది. దీంతో భూసేకరణ వ్యవహారం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఇక, బుల్లెట్ ట్రైన్‌కు ఆదిలోనే రెడ్ సిగ్నల్స్ పడుతున్నాయి. బహదూర్‌పురలో భూములు ఇచ్చేందుకు రైతులు ససేమిరా అంటున్నారు. పైగా ఈ భూముల్లోనే ఎక్కువగా పంటలు పండుతుండడంతో రైతులకు సెంటిమెంటుగా మారింది. దీంతో వారు సదరు భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఇప్పటికే చేపట్టిన సర్వేలో 30 శాతం మంది తమ భూములు ఇవ్వబోమని చెబుతున్నారు. ఒకవేళ భూములు కావాలంటే బహిరంగ ధరలకు కొనుగోలు చేయాలని చెబుతున్నారు. ఇది సర్కారుకు మరింత భారంగా మారనుంది. మెట్రో పరిస్థితి కూడా దాదాపు ఇలానే ఉంది. ఒకవైపు భూముల సమస్యలతో పాటు.. మెట్రో అలైన్‌మెంటు విషయంలో చోటు చేసుకున్న విమర్శలు రాజకీయంగా ఇరకాటంలోకి నెడుతున్నాయి. మరోవైపు కేంద్రం నుంచి ఆశించిన మేరకు సహకారం లేదని సీఎం రేవంత్ స్వయంగా చెబుతున్నారు. రుణం విషయంలోనూ సర్కారు స్పందించడం లేదని అంటున్నారు. ఈ పరిణామాలతో ఈ మూడు ప్రాజెక్టులు కూడా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా మారడం గమనార్హం.

## మినీ ట్యాంకు ఎక్కడ? గ్రామస్తులు పరేషాన్





**బషీరాబాద్ జూలై 14 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాల కోసం గతంలో ఏర్పాటు చేసిన మినీ మంచినీటి ట్యాంక్ కనిపించకపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య దృష్టిలో పెట్టుకొని గత ప్రజా ప్రతినిధులు, అధికారులు మినీ ట్యాంకిని ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం ఆ ట్యాంకు ఇక్కడ కనిపించకపోవడంతో దానిని ఎవరు ఏ కారణంతో తొలగించారనే విషయం తెలియక గ్రామస్తులు అయోమయంలో ఉన్నారు. ట్యాంక్ ను మరమ్మత్తుల కోసం తరలించారా? అనే అంశంపై అధికారుల నుంచి స్పష్టత లేకపోవడంతో గ్రామమస్తుల్లో అనుమానాలకు తావిస్తోంది వేసవికాలం వర్షాకాలంలోనూ గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి అవసరం ఉన్న నేపథ్యంలో మినీ ట్యాంకి లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు తెలిపారు సంబంధింత అధికారులు వెంటనే స్పందించి మినీ ట్యాంకి ఎక్కడికి వెళ్లిందని విషయాన్ని వెల్లడించంతోపాటు తిరిగి ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు.

## మాజీ మంత్రి ఓటు గల్లంతు

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న వేళ మాజీ మంత్రి ఓటే గల్లంతు కావడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణకుమారి పేరు గుంటూరు నగర ఓటరు జాబితాలో కనిపించకపోవడంతో ఆమె అధికారులను ఆశ్రయించారు. ఒక మాజీ మంత్రి ఓటే లేకపోతే సామాన్య ఓటర్ల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఓటరు జాబితాలో తన పేరు లేదని ఎన్నికల అధికారులు చెప్పడంతో అరుణకుమారి ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం గుంటూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన ఓటును పునరుద్ధరించాలని కోరారు.డాక్టర్ శనక్కాయల అరుణకుమారి 1999 నుంచి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రెండో మంత్రివర్గంలో ఆమెకు మంత్రి పదవి దక్కింది.ఇదిలా ఉండగా, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంది. ఇంటింటి సర్వే, డిజిటలైజేషన్ ప్రక్రియకు జూలై 14 చివరి గడువుగా నిర్ణయించారు.

## రేవంత్ ఐదున్నర ఏళ్ల సీఎం..

**హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్రాలలో గతంలో చూడని ముచ్చట రానున్న కాలంలో చూడబోతున్నామా అంటే జవాబు అవును అనే వస్తోంది. ఉమ్మడి ఏపీ కానీ అంతకు ముందు ఆ తరువాత విభజన ఏపీలో తెలంగాణాలో కానీ అయిదేళ్ళ సీఎంలను ఇంకా చెప్పాలంటే అంతకు తక్కువ పదవీ కాలం పనిచేసిన ముఖ్యమంత్రులనే అంతా చూశారు. అతి తక్కువ కాలం పనిచేసిన నెల రోజుల సీఎం గా నాదెండ్ల భాస్కరరావు ఒక రికార్డు క్రియేట్ చేశారు. ఇపుడు అయిదున్నరేళ్ళకు పైగా సీఎం గా పనిచేసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త రికార్డు క్రియేట్ చేయబోతున్నారా అంటే రేవంత్ రెడ్డి మాటలను బట్టి చూస్తే జరగబోయేది అదే అని అర్ధం అవుతోంది ఆరు నెలలు ముందుకు : రేవంత్ రెడ్డి తాజాగా ఖమ్మం జిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఎన్నో ఆలోచనలు ప్రశ్నలు చర్చలకు తావిస్తున్నాయి. ఆయన ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాకు షెడ్యూల్ ప్రకారం 2028 డిసెంబర్ లో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే ఈ ఎన్నికలు 2029 మే లేదా జూన్ లో జరుగుతాయని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఈ లెక్కన చూస్తే మరో ఆరేడు నెలల పాటు తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని అర్ధం అవుతోంది. అంతే రేవంత్ రెడ్డి ఏకంగా అయిదున్నర ఏళ్ళకు పైగా ముఖ్యమంత్రిగా ఉంటారని కూడా దీనిని బట్టి చెప్పుకోవాల్సి ఉంటుంది.అదే జరిగితే తెలంగాణాలో విపక్షాలకు అది భారీ షాక్ అని చెప్పాల్సి ఉంటుంది. విపక్షాలు అంటే బీజేపీ కాదు, బీఆర్ఎస్ అని కూడా ఇక్కడ భావించాలి. ఎందుకంటే బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. ఆ పార్టీ తలచుకుంటేనే తెలంగాణాలో సార్వత్రిక ఎన్నికలు మరో ఆరు నెలల పాటు పొడిగించబడతాయి. దాంతో మరో రెండేళ్ళు ఆగండి మనదే ప్రభుత్వం అని తరచూ బీఆర్ఎస్ అగ్ర నేతలు జనాలకు పార్టీ జనాలకు చెబుతున్నారు. ఇపుడు వారే దిగాలు పడాల్సి ఉంటుంది. రాజకీయాల్లో ప్రతీ క్షణం విలువ అయినదే. అలాంటిది ఏకంగా ఆరేడు నెలలు కాంగ్రెస్ కి అదనంగా కలసి వస్తే కనుక కచ్చితంగా తెలంగాణా రాజకీయ సమీకరణలనే అది సమూలంగా మార్చేసే చాన్స్ ఉంటుంది. అలాంటపుడు మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమూ ఉండొచ్చు. ఏది ఏమైనా రేవంత్ రెడ్డి చెప్పిన ఈ మాటలు అయితే ఇపుడు తెలంగాణా రాజకీయాల్లో బిగ్ డిబేట్ గా మారబోతున్నాయని చెప్పక తప్పదు. దేశంలో ఇందిరమ్మ తరువాత : ఇక రేవంత్ రెడ్డి అన్న మాట ప్రకారమే తెలంగాణాలో అసెంబ్లీ ఎన్నికలు మరో ఆరు నెలల పాటు పొడిగించబడితే మాత్రం కచ్చితంగా రేవంత్ రెడ్డి రికార్డు క్రియేట్ చేసినట్లే. దేశంలో ఆరేళ్ళ పాటు ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ టైం లో పనిచేశారు. ఆ విధంగా రేవంత్ రెడ్డి కూడా అయిదేళ్ళకు మించి అయిదున్నరేళ్ళ పాటు సీఎం గా పనిచేస్తే అది ఎప్పటికీ బ్రేక్ చేయలేని రికార్డుగా ఉండే అవకాశం ఉంది. ఏది ఏమైనా రేవంత్ రెడ్డి తాజా సభలో చేసిన సంచలన కామెంట్స్ బిగ్ డిబేట్ కి దారి తీస్తున్నాయి. మరి దీని మీద బీఆర్ఎస్ నేతలు